

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 21, మే 2025 — 16 పేజీలు




కాళేశ్వర నివాసోవా, కాళేశ్వర నిరీక్షణం, కాళేశ్వరస్య స్మరణం సర్వపాప వినాశనం"అని స్తుతిస్తూ భక్తులు త్రివేణి సంగమ తీరాన పవిత్ర సరస్వతి పుష్కర స్నానాలు ఆచరిస్తున్నారు.!!6వ రోజు కూడా త్రివేణి సంగమం భక్తుల రాకతో కిక్కిరిసిపోతోంది. సువిశాలంగా విస్తరించిన త్రివేణి సంగమంలో లక్షలాది మంది భక్తులు పుణ్య స్నానాలు చేసేందుకు చేరుకుంటున్నారు.

కాళేశ్వరం, మే 20, ప్రభాతవార్త :

**6వ రోజు భక్తుల రాకతో కిక్కిరిసి పోయిన త్రివేణి సంగమం**

**భక్తుల తాకిడి పెరగడంతో అప్రమత్తమైన అధికార యంత్రాంగం**

## కాళేశ్వరం

# జనసంద్రం




2 లో..



**ప్రభుత్వ ఆసుపత్రిలో బిడ్డకు జన్మనిచ్చిన జిల్లా జడ్జి**

2లో










# కాకతీయుల శిల్ప సంపద ఎంతో అద్భుతం...

## తెలంగాణ స్టేట్ ఏసీబీ డైరెక్టర్ తరుణ్ జోషి ఆలయ సందర్శన.. స్వామివారికి ప్రత్యేక పూజలు

**గణపురం మే 20 ప్రభాత వార్త :** గణపురం మండల కేంద్రంలోని కాకతీయులు నిర్మించిన కోట గుళ్ళు ఆలయ నిర్మాణం ఎంతో అద్భుతమని తెలంగాణ స్టేట్ ఏసీబీ డైరెక్టర్ తరుణ్ జోషి అన్నారు. మంగళవారం ఆయన శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోట గుళ్ళ ను సందర్శించారు. ఈ సందర్భంగా కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఘన స్వాగతం పలికారు. మొదట గణపతి, నందీశ్వర గణపేశ్వర స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలు అనంతరం ఆలయ కమిటీ పక్షాన శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. పూజా కార్యక్ర మాల అనంతరం ఆయన ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామప్ప శిల్ప సంపదని పోలిన విధంగా కోటగుళ్లు ఎంతో అద్భుతంగా ఉన్నాయని తను వరంగల్ లో పని చేసిన సమయంలో ఎప్పుడు ఇక్కడికి రాలేదని ఈ ఆలయంలో పూజలు జరుగుతున్న విషయం తమకు తెలియదన్నారు. మొట్ట మొదటిసారి ఆలయాన్ని సందర్శించడం జరిగిందని ఇక్కడి వాతావరణం తనకెంతో నచ్చిందని అన్నారు. కాటేశ్వరాలయం నందిమండపం నాట్య మండపాలను ప్రత్యేకంగా పరిశీలించారు. సుమారు గంటపాటు ఆలయ



ప్రాంగణంలోనే గడిపారు. అనంతరం హరిత అతిథి గృహం ప్రాంగణంలో ఉన్న శివ ద్వారా పాలక విగ్రహాలను పరిశీలించారు. మరోసారి కుటుంబ సమేతంగా ఆలయాన్ని సందర్శిస్తారని అన్నారు. ఆయన వెంట చిట్యాల సిఐ మల్లేష్, భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ గణపురం ఎస్ఐ రేఖ అశోక్ తదితరులు ఉన్నారు.

---

వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో

# బిడ్డకు జన్మనిచ్చిన జిల్లా జడ్జి

**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా జడ్జి జ్యోతిర్మయి సోమవారం పండంటి బిడ్డకు జన్మనిచ్చారు. సాధారణ కాన్పు ద్వారా మగ బిడ్డ జన్మించాడని వైద్యులు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అందించే సేవలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా న్యాయమూర్తి స్వయంగా ఇక్కడ సేవలు పొందడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు పొంది అందరికీ ఆదర్శంగా నిలిచారని సీనియర్ కోర్టు ఎజిపి ప్రశాంత్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుండ రవి, కార్యవర్గ సభ్యులు, న్యాయవాదులు ఆమెకు శుభాకాం క్షలు తెలిపారు. న్యాయమూర్తి జ్యోతిర్మయి వేములవాడ జిల్లా కోర్టులో విధు లు నిర్వహిస్తున్నారు. కాగా, 2023లోనూ ఇదే ఆసుపత్రిలో ఆమె ఆడపిల్లకు జన్మనివ్వడం విశేషం. కాగా, ఈ విషయం తెలిసి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ ట్విట్టర్ ద్వారా న్యాయమూర్తి జ్యోతిర్మయికి అభినందనలు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో అనుభవం, నైపుణ్యం కలిగిన వైద్యులు అందుబాటులో ఉంటారని, వారి సేవలు పొందాలని ఆయన ప్రజలకు సూచించారు. ప్రజా ప్రభుత్వంలో రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేశామని మంత్రి పేర్కొన్నారు.

---

# దేశానికి రోల్ మోడల్ భూభారతి

### జూన్ 2 నుండి ప్రతి రెవెన్యూ గ్రామంలో సదస్సు
### 6వేల మంది సర్వేయర్లకు శిక్షణ
### భూసమస్య పరిష్కారానికి ఒక్క రూపాయి
### చెల్లించాల్సిన అవసరం లేదు
### ప్రతి గ్రామానికి రెవెన్యూ అధికారి
### 20 లక్షల ఇల్లు కట్టాలనేది ప్రభుత్వ లక్ష్యం
### మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**కరీంనగర్,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్టాత్మక భూభారతి చట్టం దేశానికే రోల్ మోడల్ గా నిలుస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం కరీంనగర్ జిల్లాలోని భూభారతి పైలట్ మండలం సైదాపూర్ లోని ఘనపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం అవగాహనా సదస్సుకు మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు.ఈ సదస్సులో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భూభారతి కొత్త రెవెన్యూ చట్టం అమల్లో భాగంగా సైదాపూర్ మండలాన్ని పైలట్ గా ఎంపిక చేసామన్నారు. ఇప్పటివరకు ఈ మండలంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల ద్వారా 1600 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. న్యాయపరమైన సమస్యలన్నీ భూభారతి ద్వారా అధికారులు తప్పక త్వరలోనే పరిష్కరిస్తారని వివరించారు. 2020లో ధరణి చట్టం తెచ్చినప్పుడు రాష్ట్రవ్యాప్తంగా 9 లక్షల 20 వేల పైచిలుకు భూ సమస్యలు ఉండేవని తెలిపారు. చట్టంలో ఎలాంటి నిబంధనలూ లేకపోవడం వల్ల ఎక్కడి సమస్యలు అక్కడే ఉండేవని తెలిపారు.ధరణిలో చిన్నచిన్న పొరపాట్లను కూడా సవరించే అవకాశం లేకపోయిందన్నారు. ఎంతోమంది రైతులు న్యాయస్థానాల చుట్టూ తిరిగి అలిసిపోయారని అన్నారు. భూభారతి చట్టం ద్వారా తహసీల్దార్ స్థాయి నుండి సీసీఎల్ఏ వరకు పరిష్కారం లభించేలా నిబంధనలు పొందుపరిచామని వివరించారు. భూభారతిలో భాగంగా భూమి రిజిస్ట్రేషన్ చేసే సందర్భంలోనే సర్వే చేయించి ఆ మ్యాప్ ను పాస్ పుస్తకాలలో అప్లోడ్ చేస్తామ ని వివరించారు. ఈ మ్యాప్ వల్ల భావి తరాలకు ఇబ్బందులు ఉండబోవన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతలో 6000 మంది సర్వేయర్లకు మూడు నెలల పాటు శిక్షణ ఇస్తున్నామని అన్నారు. మండలానికి ఆరు నుండి 8 మంది సర్వేయర్లు పనిచేయమన్నారని తెలిపారు. ఈనెల 27 నుండి సర్వేయర్లకు శిక్షణ ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలో 256 మంది సర్వేయర్లు ఉండగా వారి సంఖ్యను మొదటి విడతలో 1000కి పెంచుతున్నామని తెలిపారు.జూన్ 2 నుండి ప్రతి రెవిన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారి చొప్పున 10956 గ్రామాల్లో రెవిన్యూ అధికారులు విధులు నిర్వహించనున్నారని తెలిపారు. భూభారతి చట్టం ద్వారా ప్రభుత్వ, ప్రైవేటు సరిహద్దు పంచాయతీలు కొలిక్కి వస్తాయన్నారు. ప్రతి భూమికి భూధార్ నెంబర్ వస్తుందని తెలిపారు.జూన్ 2 నుండి తహసీల్దార్ స్థాయి అధికారులు ప్రతి గ్రామానికి వస్తారని, భూ సమస్యల దరఖాస్తులు వారికి అందించాలని తెలిపారు. ఒక్క రూపాయి ఫీజు కూడా ఎవరికీ చెల్లించాల్సి న పనిలేదని, శాశ్వతంగా సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. దరఖాస్తు కూడా ఉచితంగా ఇస్తారని తెలిపారు.నలుగురు వ్యక్తులు నాలుగు గోడల మధ్య తయారు చేసిన ధరణి చట్టం వల్ల అనేక సమస్యలు వచ్చాయని అన్నారు. 18 రాష్ట్రాల్లో ఆరు నెలల పాటు పర్యటించి మంచి అంశాలను క్రోడీకరించి భూభారతి చట్టం రూపొందించామని, నియమ నిబంధనలు పొందుపరిచామన్నారు. ధరణి చట్టం దేశానికి రోల్ మోడల్ గా నిలుస్తోందని వివరించారు. ఈ చట్టంలో అప్పీలుకు అవకాశం ఉన్నందున అధికారి న్యాయం చేయలేదని భావిస్తే పై స్థాయి అధికారులకు, సీసీఎల్ఏ కి అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. ప్రతి సమస్యకు ఈ చట్టంలో అవకాశం ఉందని, కోర్టుల చుట్టూ తిరగాల్సి న పనిలేదని తెలిపారు. ప్రతి పేదవాడికి గూడు ఉండాలన్న ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టామని, మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇండ్లు మంజూరు చేశామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 80 వేల ఇండ్ల నిర్మాణం ప్రారంభమయ్యాయని తెలిపారు. 20 లక్షల ఇండ్లు కట్టాలనేది ప్రభుత్వ లక్ష్యమని, విడతల వారీగా ఈ లక్ష్యాన్ని నెరవేరుస్తామని అన్నారు. అప్పుల భారం ఉన్నా ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. రేషన్ ద్వారా సన్న బియ్యం, సన్నవడ్లకు బోనస్, ఇందిరమ్మ ఇల్లు, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, 500 కే గ్యాస్ సిలిండర్, రాజీవ్ యువ వికాసం, ఇందిరా గిరిజల వికాసం వంటి ఎన్నో పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఎన్నో దశాబ్దాలుగా పోడు,ప్రభుత్వ భూములు సాగు చేసుకుంటున్న అర్హులైన వారందరికీ జూన్ 2న పట్టాలు ఇచ్చే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రతి మండల కేంద్రంలో భూభారతి అవగాహన సదస్సులు నిర్వహించామని అన్నారు. సైదాపూర్ మండలంలో సుమారు 30 వేల ఎకరాల భూమి ఉండగా అందులో సుమారు 29వేల ఎకరాల సాగు భూమి ఉందన్నారు. అన్ని రకాల భూము లు ఇక్కడ ఉన్నందున భూభారతి పైలట్ మండలంగా సైదాపూర్ ను ఎంపిక చేసామని తెలిపారు. అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించగా 410 దరఖాస్తులు ఇప్పటికే పరిష్కారం అయ్యాయని అన్నారు. ధరణిలో సవరణలకు వెసులుబాటు లేని కారణంగా అనేక సమస్యలు ఉండేవని తెలిపా రు. జూన్ 2 నుండి నిర్వహించే రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమం అనంతరం భూభారతిలో పరిష్కరించిన దరఖాస్తులకు సంబంధించిన ఉత్తర్వులు పట్టదారులకు అందజేశారు.స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలకు సంబంధించిన చెక్కులను అందజేశారు.






---



# కిక్కిరిసిపోయిన త్రివేణి సంగమం

### 6వ రోజు భక్తుల రాకతో జనసంద్రమైన కాళేశ్వరం

### భక్తుల తాకిడి పెరగడంతో అప్రమత్తమైన అధికాలు

**కాళేశ్వరం, మే 20, ప్రభాతవార్త :** కాళేశ్వర నివాసోవా, కాళేశ్వర నీరిక్షణం, కాళేశ్వరస్య స్మరణం సర్వపాప వినాశనం"అని స్తుతిస్తూ భక్తులు త్రివేణి సంగమ తీరాన పవిత్ర సరస్వతి పుష్కర స్నానాలు ఆచరిస్తున్నారు.!!6వ రోజు కూడా త్రివేణి సంగమం భక్తుల రాకతో కిక్కిరిసిపోతోంది. సువిశాలంగా విస్తరించిన త్రివేణి సంగమంలో లక్షలాది మంది భక్తులు పుణ్య స్నానాలు చేసేందుకు చేరుకుంటున్నారు. అంతర్వాహిని సరస్వతి నదిలో పుష్కర స్నానమాచరించిన భక్తులు పుణీతులై నీరాజానాలు అర్పిస్తున్నారు. 6వ రోజు కూడా భక్తుల తాకిడీ తీవ్రంగా పెరగడంతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పర్యవేక్షణలో అధికార యంత్రాంగం సేవలందించే విధుల్లో నిమగ్నం అయింది. త్రివేణి సంగమంలో ఏర్పాటు చేసిన పుష్కర ఘాట్ల వద్ద భక్తులు నది లోపలకు వెళ్లకుండా ఉండేందుకు, ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు బారికేడ్లు, గజ ఈతగాళ్లు, ఎన్డీఆర్ఎఫ్, సింగరేణి రెస్క్యూ బృందాలను, బోట్లు అందుబాటులో ఉంచిన అధికారులు భక్తులు ప్రమాదాలకు గురి కాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టారు.6వ రోజు...పుష్కర నదికి మొదటి 12 రోజుల్లో ఒక్కో రోజు ఒక్కో ప్రత్యేకత ఉంటుంది. ఆ ప్రత్యేకతననుసరించి భక్తులు దానం చేయడం వల్ల పుణ్యం లభిస్తుందని పురణాలు చెప్తున్నాయి. ప్రకృతిలో భాగమైన నదుల వద్ద సహజత్వాన్ని పెంపొందించేందుకు భక్తులు కూడా చొరవ తీసుకోవాలన్న సంకల్పంతోనే హైందవ ఆచారాలు పాటించాల్సి ఉంటుంది. ప్రాకృత్య ధర్మానికి మించింది మరోటి లేదన్నది చేతల్లో చూపించేందుకే పూర్వీకులు ఈ సాంప్రాదాయాలను కొనసాగించే వారు. పుష్కర నది తీరంలో 6వ రోజున ఔషధ దానం, కర్పూర దానం, చందన దానం, కస్తూరి దానం చేయాలని పురణాలు వివరించాయి. ఈ రోజు పుష్కర సరస్వతి ఒడిలో పుణ్య స్నానాలు చేసిన భక్తులు దానాలు చేయడం మంచిదని చెప్తున్నాయి. 6వ రోజైన మంగళవారం తెలంగాణ, ఏపీ, చత్తీస్ గడ్, ఒడిషా, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు కాళేశ్వరం చేరుకుంటున్నారు.

# కాంగ్రెస్‌లో లుకలుకలు..!

## మండల అధ్యక్షుడు వర్సెస్ ..!!

## ఆశావాహులతోపాటు సీనియర్ నాయకులు

*బచ్చన్నపేట, మే20 ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీలో మండల అధ్యక్షుడు వర్సెస్ ఆశావాలుతోపాటు సీనియర్ నాయకులు లుకలుకలు ఒక్కసారిగా భగ్గమన్నాయి.కాంగ్రెస్ పార్టీలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వర్సెస్ ఆశావాహులతో పాటు సీనియర్ నాయకులు మండలంలో ఉత్కంఠ పరిస్థితి నెలకొని చర్చనీయాంశంగా మారింది. బచ్చన్నపేట మండలంలోని కాంగ్రెస్ పార్టీలో గతంలో పని చేసిన మండల అధ్యక్షులకు అదే పార్టీలో ఉన్న సీనియర్ నాయకులతో పాటు ఆశావాహులంకు కొద్దిపాటిగా విభేదాలు ఉండేది కానీ ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డికి ఆశావహులకుతోపాటు సీనియర్ నాయకులకు విభేదాలు తారస్థాయికి చేరుకుని సోషల్ మీడియాలో రెండు వర్గాలుగా ఏర్పడి ఒక వర్గం పై మరొక వర్గం దుమ్మెత్తి పోసుకుంటున్నారు. రెండు వర్గాలలో ఒక వర్గంపై మరో వర్గం వారి యొక్క తప్పులను ఎత్తిచూపుతూ సోషల్ మీడియాలో హాట్ కామెంట్స్ తో డి అంటే డి అన్నట్లు కామెంట్లు పోస్ట్ చేస్తున్నారు. మండల అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి నిన్న జరిగిన సంఘటన విషయంలో సాగర్ అనే వ్యక్తితో తనకు ఎలాంటి విషయం తెలియదని కావాలని కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు నూకల బాల్ రెడ్డి పై లేనిపోని ఆరోపణలు చేస్తూ బదునం చేయాలని చూస్తున్నారని సంబంధించిన వీడియోను నూకల బాల్ రెడ్డి పోస్ట్ చేయడంతో కాంగ్రెస్ పార్టీ మరో వర్గం కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ సంబంధించిన వ్యక్తితో మాట్లాడారు. అంటూ సంబంధిత ఆధారం పోస్ట్ చేయడంతో దీటుగా నూకల బాల్ రెడ్డి వర్గం కావాలని చేస్తున్నారా అంటూ మరో పోస్ట్ పెట్టారు. ఇలా ఒకరిపై ఒకరు సోషల్ మీడియాలో మాటలు యుద్ధం మొదలుపెట్టారు. అది కాస్త తారస్థాయికి చేరుతుంది. కాంగ్రెస్ పార్టీ రెండు వర్గాలు ఏర్పడంతో అటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు ఆశ్చర్యానికిలోనై ఎంతవరకు దారితీస్తుందో వేచి చూద్దాం అనుకుంటున్నారు.



# హిందూ ధర్మ పరిరక్షణకు పాటుపడదాం

*బచ్చన్నపేట, మే20 ప్రభాతవార్త:*

బచ్చన్నపేట మండల కేంద్రం ఆర్యవైశ్య మహాసభ మండ ల అధ్యక్షులు కొత్తపెల్లి రాజయ్య స్వగృహంలో మంగళ వారం హనుమాన్ స్వాము లకు భిక్షా కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా శివరామకృష్ణ భజన మండ లి వ్యవస్థాపక అధ్యక్షులు, రిటైర్డ్ సీఐ ఏపీ రాజయ్య ముఖ్యఅతిథిగా హాజర య్యారు. వందమందికి పైగా హనుమాన్ స్వాములు హాజరు కాగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రాజయ్య మాట్లాడుతూ మానవుడు భక్తి భావంతో ఆధ్యాత్మిక చింతనలో గడ పాలని పిలుపునిచ్చారు. హనుమాన్ దీక్షా సమయం లో ప్రస్తుత దైనందన జీవితంలో భక్తుల సౌకర్యార్థం 11, 21, 41 రోజుల పాటు దీక్షను వేసుకునేలా మూడు కేటగిరీలుగా విభజించడం జరిగిందన్నారు. హనుమాన్ దీక్ష మాల ధారణ ధరించి స్వామి సేవలో తరిస్తూనే మన జీవితంలో చెడు అలవాటును వదిలేసినప్పుడే ఈ మండల దీక్షకు సార్ధకత ఉం టుందన్నారు. మన ధర్మాన్ని, సంస్కృతిని కాపాడడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. జూదం, తాగుడు ఇలాంటి చెడు అలవాట్లను దరిచేర నియ్యొద్దని సూచించారు. హిందూ ధర్మము గొప్పదనాన్ని నలుగు దిక్కుల చాటడంలో హనుమాన్ స్వాములు ముందు వరుసలో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గురుస్వాములు, స్వాములు చింతల బాలయ్య, గుంటి పల్లి శ్రీనివాస్, గుంటిపల్లి మల్లికార్జున్, దొంతుల చంద్రమోళి, నాగేందర్, రాజు, మల్లేష్, కరుణాకర్, మల్లేశం, రంగరాజు నవీన్, పాల్గొన్నారు.



# ఘనంగా హనుమాన్ శోభాయాత్ర.

*బచ్చన్నపేట, మే20 ప్రభాతవార్త:*

బచ్చన్నపేట మండలంలోని బండ నాగారం గ్రామంలో అంగరంగ వైభవంగా హనుమాన్ శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. శోభాయాత్రలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జైశ్రీరాం.. జైజై శ్రీరాం.. రామలక్ష్మణ జానకీ.. జై బోలో హనుమాన్‌కీ అంటూ భక్తుల నినాదాలతో రామ, హనుమాన్ నామస్మరణ మార్మోగింది. గ్రామంలో హనుమాన్ ఆలయంలో గ్రామస్తులు భక్తులు మంగళ హారతులతో, కొబ్బరికాయలతో స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు, ఆంజనేయ స్వామి ఆలయంలో పూజారా లు,జంగిలి, ఆంజనేయులు, శ్రీరామ్ శర్మ లు, భక్తులచే,యజ్ఞాన్ని నిర్వహించారు, రిటైర్డ్ ఉపాధ్యాయులు కొల్ల నర్సి రెడ్డి సహకారంతో ఆలయ ప్రాంగణంలో అన్నదానం నిర్వహించారు, నల్ల సంజీవ్ హోమం అయ్యే ఖర్చును అందించారు, ఆంజనేయస్వామి మాలదరణ ధరించిన స్వాముల ఆట పాటలు పలువురిని ఆకట్టుకున్నాయి, అనంతరం కొల్ల నర్సి రెడ్డి, రాపల్లి చక్రపాణిలు మాట్లాడుతూ, భక్తుల సహకారంతో స్వామి ఆలయంలో ప్రతి సంవత్సరం ఆంజనేయ స్వామి ఆలయంలో యజ్ఞలు హోమాలు తదితర కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు, దైవభక్తి కోసం నిరంతరం సేవలందిస్తున్న రా పెల్లి చక్రపాణి ని, గుడి ఆవరణలో ఘనంగా సన్మానించారు,అనంతరం స్వాములు కాలినడకన కొండగట్టుకు బయలుదేరి వెళ్లారు,ఈ కార్యక్రమంలో, కొల్ల వెంకటరెడ్డి, కొప్పురపు విప్లవ్ రెడ్డి, కొప్పురపు రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, చల్ల సురేందర్ రెడ్డి, కొప్పురపు శ్రీనివాస్ రెడ్డి,రాము మురళి, జంగిలి సాయిలు,స్వాములు, బాల్ లింగం, మల్లిపెద్ది ప్రవీణ్, బత్తిని సాయిబాబా, గౌరారం శ్రీకాంత్ దామెర సురేష్,ఈ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయులు వృత్యంతర శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

*రఘునాథ్ పల్లి, మే 20 ప్రభాతవార్త:*

రఘునాథపల్లి మండల స్థాయిలో ఉపాధ్యాయులకు ఐదు రోజుల పాటు నిర్వహించే వృత్యంతర శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి రఘునందన్ రెడ్డి సూచించారు మంగళవారం మండలంలోని వెల్ది గ్రామంలో ఆదర్శ పాఠశాలలో మంగళవారం నుంచి ఐదు రోజుల పాటు జరిగే శిక్షణ కార్యక్రమానికి అధ్యక్షత వహించి ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతు ప్రాథమిక పాఠశాల స్థాయిలో బోధించే ఉపాధ్యాయులు నిరంతర పాఠ్యంశాలపై పట్టు సాధించినప్పుడే విద్యార్థులకు సులభమైన పద్ధతిలో విద్యార్థులను సంసిద్దులను చేయవచ్చని అందుకు అనుగుణంగానే ఈ యొక్క ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వృత్యంతర శిక్షణ కార్యక్రమానికి మండల ఆర్పిలుగా వెంకటేశ్వర్ రావు, సురేష్, సంతోష్ రెడ్డి, రాజు, వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు ఎమ్మార్సీ సిబ్బంది సమ్మయ్య, మల్లిఖార్జున్, రమేష్, కనకయ్య, జ్యోతి, శ్రీనివాస్ పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

# కాళ్ల పారాణి ఆరకముందే మృత్యు ఒడిలోకి...

## -విద్యుత్‌షాక్‌తో పెళ్లి కొడుకు మృతి

## -కోడిపుంజుల తండాలో విషాదచాయలు

*బయ్యారం,మే20,ప్రభాతవార్త:*

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం గౌరారం గ్రామపంచాయతీ పరిధిలోని కోడిపుంజుల తండాలో పెళ్లి కొడుకు ఇస్లావత్ నరేష్(26) మృతిచెందడంతో ఆ గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. బయ్యారం ఎస్సై తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కోడిపుంజుల తండాకు చెందిన ఇస్లావత్ నరేష్ ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్.టి.ఆర్ జిల్లా కంకిపాడు గ్రామంలో వదువు ఇంట్లో సోమవారం వివాహం చేసుకొని మంగళవారం తన స్వగ్రామంలో రిసెప్షన్ పెట్టుకోగా ఆ పనుల్లో భాగంగా నీటి కోసం బావి వద్దకు వెళ్లి విద్యుత్ మోటారు ఆన్‌చేసే క్రమంలో విద్యుత్ ప్రమాదానికి గురై వరుడు నరేష్ అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. వివాహం జరిగి 48గంటలు గడువకముందే వరుడు విద్యుత్ ప్రమాదానికి గురై మరణించడంతో రిసెప్షన్‌కు వచ్చిన బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు. కాళ్ల పారాణి ఆరకముందే భర్త మృతదేహాన్ని చూసిన నవవధువు జాహ్నవి ప్రియ ఆపస్మారక స్థితిలోకి పోవడంతో వైద్యం నిమిత్తం మహబూబాబాద్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.



# మిల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ పై సస్పెన్షన్ వేటు..

## అవినీతి ఆరోపణలపై విచార..

## అక్రమ కేసుల్లో సైతం చేతి వాటం..

## ఆరుమాసాల్లో లక్షల్లో సంపాధ..

## సస్పెండ్ చేసిన వరంగల్ పోలీస్ కమీషనర్

*వరంగల్ క్రైం మే 20 ప్రభాతవా*

అవినీతి అక్రమ కేసుల్లో వరంగల్ మీల్స్ కాలనీ ఇన్స్ స్పెక్టర్ జె. వెంకట రత్నంను వరంగల్ పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఛార్జ్ తీసుకున్న ఆరుమాసాల్లో లక్షల్లో అక్రమ సంపాదనకు పాల్పడ్డట్లు పిర్యాదులు అందాయి. హై కోర్టులో ఉన్న భూ వివాదం కేసులో ఓ మహిళను అర్ధరాత్రి వరకు ఇంటరాగేషన్ సాకుతో శ్రేషన్లో ఉంచి ఇబ్బందులకు గురి చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి. మరో భూ వివాదం కేసులో బాధితులకు న్యాయం చేయకుండా తప్పుడు కేసును నమోదు చేయడమే కాకుండా మరణించిన వ్యక్తి పేరును కూడా నమోదు చేసి నిందితులకు సహకరించిన విషయం సామాజిక మధ్యమాల్లో పత్రికల్లో కథనాలు వచ్చాయి. ఇంకో కేసులో మహిళ నిందితురాలిని పోలీస్ స్టేషన్ ఆవరణలో లైంగిక వేధింపులకు గురి చేసిట్లుగా విచారణలో నిర్ధారణ కావడం పోలీస్ శాఖకు తలవంపులకు గురి చేసింది. ఇటీవల కింది స్థాయి ఉద్యోగితో అక్రమ సంబంధం పెట్టుకున్న పాపం మూట గట్టుకున్నట్టు ప్రచారం జరిగింది. తాజాగా అధికార పార్టీ నేత వత్తిళ్లకు తలోగ్గి అధికార పార్టీ కార్పొరేటర్ పై తప్పుడు కేసు బనాయించడంతో మీల్స్ కాలనీ ఇన్స్ స్పెక్టర్ ను సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.



# కాటారం వార్త

# నవరత్నమాల హారతి ప్రత్యక్ష ప్రసారం

కాళేశ్వరం, మే 20, ప్రభాతవార్త

పుష్కరాల సందర్భంగా ప్రతి రోజు సాయంత్రం నిర్వహిస్తున్న సరస్వతి నవరత్నమాల హారతి మంగళవారం నుండి ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి పుష్కరాల్లో భాగంగా ప్రతి రోజు రాత్రి 7.30 గంటల నుండి నిర్వహిస్తున్న సరస్వతి నవరత్నమాల హారతి ఘట్టాన్ని భక్తులు వీక్షి ంచడానికి అనువుగా మంగళవారం నుండి ప్రతీ రోజూ ప్రత్యక్ష ప్రసారం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం నుండి ఈ హారతి కార్యక్రమాన్ని ప్రత్యక్ష



ప్రసారం చేయనున్నారు. ప్రతీ రోజు సాయంత్రం నిర్వహించే సరస్వతి నవరత్న మాలా హారతిని ఇవ్వడానికి, కాశీలో అత్యంత ప్రజాదరణ పొందిన గంగా హారతినిచ్చే పండితులను ప్రత్యేకంగా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దాదాపు 45 నిమిషాల పాటు సాగే సరస్వతి నవరత్నమాల హారతిలో తొమ్మిది ప్రత్యేక హారతులను కాశీ పండితులు ఇవ్వనున్నారు. సరస్వతి నవరత్నమాల స్తోత్రంతో తొమ్మిది హారతులు ఓంకార హారతి..సర్వ దోష నివారిణినాగ హారతి సర్పదోషాన్ని పోగొట్టి ఆరోగ్యాన్ని ప్రసాదిస్తుంది. పంచ హారతి దీర్ఘాయుష్షుకు, సూర్య హారతి రోగాలను మాపి ఆరోగ్యాన్ని ఇస్తుంది. చంద్ర హారతి పాడి పంటలను, మన: శాంతినిస్తుంది. నంది హారతి ధర్మ బుద్ధిని, శక్తిని, విద్య బుద్ధినిస్తుంది. సింహ హారతి నాయకత్వాన్ని ధైర్యాన్నిస్తుంది. కుంభ హారతి సంపదను ఇచ్చి, కోటి సుఖాలను అందిస్తుంది. నక్షత్ర హారతి నిర్మలమైన మనస్సును, కీర్తిని అందిస్తుంది.

## వార్త ఎఫెక్ట్ వారం రోజుల్లో ధాన్యం కొనుగోలు పూర్తి చేస్తాం

### జిల్లా సహకార అధికారి వాల్యా నాయక్

మల్హర్ రావు, మే 20, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ముందుకు సాగని ధాన్యం కొనుగోలు అనే శీర్షికతో మంగళవారం వార్త దినపత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన జిల్లా సహకార అధికారి వాల్యా నాయక్ మరియు డి ఎం రాములు మండల పరిధిలోని కొనుగోలు కేంద్రాలను సందర్శించి క్షేత్రస్థాయిలోని ఇబ్బందులను పరిశీలించారు. మండల కేంద్రమైన తాడిచర్ల మరియు మల్లారం, కొండంపేట, కొయ్యూరు, వల్లెంకుంట,ఎడ్లపల్లి కొనుగోలు కేంద్రాలను సొసైటీ చైర్మన్ ఇప్ప మొండయ్య తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా డిసిఓ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎదురవుతున్న హమాలీ, ట్రాన్స్పోర్ట్ లారీల సమస్యలను గుర్తించడం జరిగిందని,వాటిని సాధ్యమైనంత తొందరలో పరిష్కరించి వారం రోజుల వ్యవధిలో అన్ని కొనుగోలు కేంద్రాలలో పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు చేస్తామని రైతులకు వివరించారు. కొనుగోలు కేంద్రాల్లోని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని రైతులు అధైర్య పడి, తొందరపడి తక్కువ ధరలకు దళారులకు, ప్రవేటు వ్యక్తులకు విక్రయించరాదని రైతులకు సూచించారు.

## డేంజర్ జోన్ లోని ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

### వైద్య శిబిరానికి విశేష స్పందన

మల్హర్ రావు, మే 20, ప్రభాతవార్త

మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో మంగళవారం తాడిచెర్ల కాపురం గ్రామాల జెన్కో భూ నిర్వాసితుల హక్కుల సాధన పోరాట సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. నిర్వాసిత గ్రామాలలోని ప్రజలను పరిశీలించిన వైద్యులు అవసరాన్ని బట్టి వివిధ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు కేసరపు రవి మాట్లాడుతూ ప్రస్తుతం మానవ జీవన శైలిలో వస్తున్న మార్పుల వలన ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. మెడికవర్ హాస్పిటల్ వారి సౌజన్యంతో తాడిచర్ల పాత గ్రామపంచాయతీ ఆవరణంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ శిబిరంలో 150 మందికి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ దీక్షి త్ వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి షుగర్, బీపీ, 2డి ఎకో పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ చేశారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ... కేసరపు రవి పిలుపు మేరకు గ్రామ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. మెడికవర్ ఆసుపత్రిలో 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కోలేటి శ్రీనివాస్, ఇందారపు ప్రవీణ్ , ఇందారపు సరీన్, తాండ్ర మార్కు, ఆర్ని ఉదయ్, రామిడి రాజసమయ్య, రామిడి శ్రీకాంత్ , దేవర రమేష్, బీర్నేని దుర్గాప్రసాద్ , ఖమ్మంపల్లి పర్వతాలు , మెరుగు ఆగయ్య , గట్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## తాత్కాలిక బస్టాండ్ వద్ద మాతా శిశు, షీ రూముల ఏర్పాటు

కాళేశ్వరం, మే 20, ప్రభాతవార్త




జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మార్గదర్శనం మేరకు తాత్కాలిక బస్టాండ్ లో మాతా శిశు, షీ రూములు ఏర్పాటు చేశారు. సోమవారం రాత్రి కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ ప్రారంభించారు. సరస్వతి పుష్కరాలకు వచ్చే మహిళలు సౌకర్యార్థం మాతా శిశు కేంద్రం, షీ గదిని ఏర్పాటు చేసినట్లు కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ తెలిపారు. షీ రూమును, బ్రెస్ట్ ఫీడింగ్ కేంద్రాన్ని మహిళలు, పాలిచ్చే తల్లులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిఎం ఇందు, ఆషా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రిక్ వాహనం ఏర్పాటు

కాళేశ్వరం, మే 20, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలం కాళేశ్వరం లో అట్టహాసంగా జరుగుతున్న సరస్వతి పుష్కరాలలో భాగంగా లక్షలాదిగా తరలివస్తున్న భక్తుల సౌకర్యార్థం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు జ్ఞాన సరస్వతి ఘాట్ నుండి శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం వరకు భక్తులకు ఉచిత రవాణా సౌకర్యం ఏర్పాటు చేశారు

## భక్తులకు చల్లని నీరు

కాళేశ్వరం, మే 20,ప్రభాతవార్త

మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలలో 6వ రోజు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేస్తుండడంతో జ్ఞాన సరస్వతి ఘట వద్ద స్నానాలు ఆచరించి శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి దర్శనానికి సమయం పడుతుండడంతో క్యూ లైన్ లో ఉన్న భక్తులకు దేవస్థానం సిబ్బంది చల్లటి మంచినీరు సరఫరా చేస్తున్నారు



## కాంగ్రెస్ పార్టీ ఎంపీ గడ్డం వంశీకృష్ణ కు పుట్ట మధుకు సంబంధం ఏమిటి

### యాడ్ ఏజెన్సీ పొరపాటును మంత్రి శ్రీధర్ బాబుకు ఆపాదించడమేమిటి

### జిల్లా దళిత విభాగం అధ్యక్షుడు దండు రమేష్

మల్హర్ రావు, మే 20, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచర్ల లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా దళిత విభాగం అధ్యక్షుడు దండు రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి చెందిన పెద్దపెల్లి ఎంపీ వంశీకృష్ణ ప్రోటోకాల్ విషయంలో కేవలం ఆడ్ ఏజెన్సీ వల్ల జరిగిన పొరపాటును రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖమంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు ఆపాదించడం సమంజసం కాదని,ఇట్టి విషయంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు పుట్ట మధు ఆరోపణలు తీవ్రంగా ఖండిస్తున్నాను అని దండు రమేష్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ పై గెలిచిన ఎంపీకి ప్రతిపక్ష పార్టీకి సంబంధం ఏమిటని ఆయన ప్రశ్నించారు. వంశీకృష్ణ గెలుపు కోసం మంత్రి శ్రీధర్ బాబు ఎన్నికల సమయంలో చేసిన కృషి పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసని ఆయన అన్నారు. ఎంపీ వంశీ కృష్ణ వాళ్ళ పెద్దనాన్న నియోజకవర్గం బెల్లంపల్లి లో 21000 వేల మెజారిటీ వాళ్ళ నాన్న నియోజకవర్గం చెన్నూరులో 24000 మెజారిటీ మాత్రమే వస్తే మంథని నియోజకవర్గంలో శ్రీధర్ బాబు,శ్రీను బాబు భరోసాతో 53000 వేల అత్యధిక మెజారిటీ ఇచ్చి వంశీ విజయంలో ప్రధాన భూమిక పోషించిన ఘనత శ్రీధర్ బాబు మరియు శ్రీను బాబు గారిది కాదా.. అని ప్రశ్నించారు. బహుజనవాదం, ప్రజాస్వామ్యం, రాజ్యాంగం అని పెద్దపెద్ద పదాలు పలికే పుట్ట మధు మీకు రాజ్యాంగం మీద నిజంగా గౌరవమే ఉంటే.. మీరు అధికారంలో ఉన్నప్పుడు జరిగిన వామన్ రావు,నాగమణి అడ్వకేట్స్ దంపతుల హత్యల కేసులో ఎందుకు పారిపోయారో ప్రజలకు తెలియజేయాలని రమేష్ అన్నారు. మంథని నియోజకవర్గంలో దళితులు,గిరిజనులు, బిసిలు,మైనారిటీల పట్ల మీకు లాగా కపట (డూప్) ప్రేమ కాకుండాబాహుజనులంటే దుద్దిళ్ల కుటుంబానికి మొదటి నుండి ఎనలేని గౌరవ మర్యాదలు ఉన్నాయి,అందుకే దుద్దిళ్ల హయాంలో మంథని నియోజకవర్గంలో బహుజనులు ఆత్మగౌరవంతో దర్యంగా భద్రతతో ప్రశాంతంగా జీవిస్తున్నారంటే అందుకు కారణం దుద్దిళ్ల కుటుంభం మాత్రమే కనుక మీ డూప్ బహుజనవాదం, పసలేని ఆరోపనలు అన్నీ మీ వ్యక్తిగతం మరియు మీ స్వార్ధపూరిత రాజకీయ లబ్దికోసం మాత్రమేనని మీ మాటలను తీవ్రంగా ఖండిస్తూ ఇకనైనా మా పార్టీ అంతర్గత విషయాలపై మీరు మీ పార్టీ నాయకులు కార్యకర్తలు అరిసి పెడబొబ్బలు పెట్టి బట్టలు చింపుకొని మా కాంగ్రెస్ పార్టీలో ఉన్న దళితుల మధ్య తగాదాలు పెట్టించవద్దని హితవు పలుకుతూ మీ పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు.

# ఈ నెల 31 న టీజేఎప్ రజితోత్సవ సంబరాలను విజయవంతం చేద్దాం

### ఓరుగల్లు జర్నలిస్టుల ఐక్యతను చాటుదాం మస్కపురి సుధాకర్, అర్షం రాజ్ కుమార్

*ప్రభాతవార్త సుబేదారి:...*

హైదరాబాద్ జలవిహార్ లో ఈ నెల 31 న తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవ సంబరాలను విజయవంతం చేయాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ( బీ.. 143) హనుమకొండ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు మస్కపురి సుధాకర్,అర్షం రాజ్ కుమార్ లు పిలుపునిచ్చారు. హనుమకొండ సుబేదారిలోని అమరవీరుల కీర్తి స్థూపంవద్ద మంగళవారం టీజేఎఫ్ రజితోత్సవ సంబరాల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ2001 మే 31 న ఆవిర్భవించినతెలంగాణ జర్నలిస్ట్ ఫోరమ్ తెలంగాణ రాష్ట్ర సాధించేంతవరకు ఎన్నో సందర్భాల్లో క్రియాశీలక పాత్ర పోషించిందని తెలిపారు.చరిత్రక నేపథ్యం కలిగిన జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవ సంబరాలకు హనుమకొండ జిల్లా నుండి జర్నలిస్టులు అధిక సంఖ్యలో తరలి వెళ్దామని పిలుపునిచ్చారు. తెలంగాణ జర్నలిస్టుల దిక్సూచి అల్లం నారాయణ అడుగులో అడిగేసి ముందుకు కదులుదామని అన్నారు. తెలంగాణ జర్నలిస్టుల అనే నినాదం పుట్టిన ఓరుగల్లుచైతన్యాన్ని మరోసారి చూపించాల్సిన చరిత్రక అవసరం ఉందని పేర్కొన్నారు. యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బిఆర్ లెనిన్, నాయకులు పిన్నింటి గోపాల్, పొగాకుల అశోక్, దొంతు నవీన్, పబ్బు సతీష్, ఆరెల్లి కిరణ్, తాళ్లపల్లి వెంకన్న, గొల్లపల్లి వెంకటరత్నం, యూనియన్ కోశాధికారి పొగాకుల ప్రభాకర్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష, కార్యదర్శులు బూరం ప్రశాంత్, తాళ్లపల్లి వేణుగోపాల్, ఫోటో జర్నలిస్ట్ అధ్యక్ష,కార్యదర్శులు సోంపేట సుధాకర్, గొట్టే వెంకన్న, వీడియో జర్నలిస్ట్ అధ్యక్ష,కార్యదర్శులు రామచందర్, రామరాజ్, ప్రెస్ క్లబ్ కమిటీ బాద్యులు గోకరపు శ్యాం కుమార్, బోడిగె శ్రీనివాస్, అల్లం రాజేశ్ వర్మ, హరీష్,శ్రీకాంత్ , హనుమకొండ జిల్లా యూనియన్ కమిటీ సభ్యులు వంశీ, సిరిమల్లె సదానందం, సత్యనారాయణ, రాజేందర్, కర్ణాకర్, శ్రీకాంత్, సాల్మన్, రంజిత్ తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.



# ఓరుగల్లులో కాకతీయ 22వ మహారాజ్ శ్రీ కమల్ చంద్ర భంజ్ దేవ్ కాకతీయ పర్యటన

*మే 20, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

ఓరుగల్లులో కాకతీయ 22వ మహారాజు శ్రీ కమల్ చంద్ర ్నభజదేవ్ మంగళవారం ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ తో కలిసి భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ సిబ్బంది కమల్ చంద్ర భంజ్ దేవ్ కి పూర్ణకుంభ స్వాగతం పలికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు. అనంతరం ఆయన పోచమ్మ మైదాన్ సెంటర్లోని మహారాణి రుద్రమదేవి విగ్రహానికి పూలమాలలు వేసి. నివాళులు అర్పించారు. ఖిలా వరంగల్ కోటలోని స్వయంభు శంభు లింగేశ్వర ఆలయంలోని శివునికి ప్రత్యేక పూజలు చేశారు. చతుర్ముఖ శివలింగానికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అనంతరం వేయి స్తంభాల ఆలయంలోని రుద్రేశ్వరునికి ప్రత్యేక అభిషేకాలు అర్చనలు నిర్వహించి ప్రత్యేక పూజ కార్యక్రమాలు పాల్గొన్నారు. రెడ్డిపురంలోని టార్చ్ సంస్థ వ్యవస్థాపకులు అరవింద్ ఆర్య ఇంటిని సందర్శించారు.మీట్ !! గ్రీట్ కార్యక్రమ నిర్వహణ. నక్కలగుట్ట లోని హరిత కాకతీయ కాన్ఫరెన్స్ హాల్లో.... ఓరుగల్లు నగర ప్రజలతో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు మహారాజును పలు విషయాలపై వారితో చర్చించారు.సంస్కృతి సాంప్రదాయాలను ప్రతి ఒక్కరు కాపాడుకోవాలని కోరారు. ప్రపంచానికి విజ్ఞానాన్ని, సాంప్రదాయాలను, సంస్కృతిని పరిచయం చేసిన మహోన్నత దేశం భారతదేశం అని అన్నారు. ప్రపంచ దేశాలకు భాష లిపి లేనప్పుడే మనం భాష ను, లిపిని ఉపయోగించామని తెలిపారు. ఓరుగల్లులో నిర్మించనున్న విమానాశ్రయానికి రాణి రుద్రమదేవి పేరు పెట్టాలని గతంలోనే ప్రధాని నరేంద్రమోదీ ని కోరినట్టు తెలిపారు. కాకతీయుల సంపద అయిన కోహినూరు వజ్రాన్ని సైతం బ్రిటన్ నుంచి తెప్పించే ప్రయత్నం చేయాలని ప్రధానిని కోరినట్లు తెలిపారు భారతదేశ, తెలంగాణ పురాతన కట్టడాలను, వారసత్వ సంపదలను పరిరక్షి ంచి భావితరాలకు అందించాలని కోరానని వివరించారు. వారసత్వ సంపదను, మన సంస్కృతిని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంటుందని అన్నారు. భావితరాలకు మన సంస్కృతిని, సాంప్రదాయాలను, వారసత్వ సంపదను, చారిత్రాత్మక కట్టడాలను, దేశ చరిత్ర గురించి తెలపాల్సిన అవసరం ఉందని అన్నారు. మన ఆచార వ్యవహారాలను మనమే కాపాడుకోవాల్సి ఉంటుందని అన్నారు. బస్తర్ దసరా పండుగను 72 రోజులపాటు



# నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి.

### కార్మిక సంఘాల ప్రదర్శన,కలెక్టరేట్ ఎదుట నిరసన ధర్నా

*మే 20, ప్రభాతవార్త, సుబేదారి :*

కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజా,కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చారని వాటిని వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రోజున జాతీయ కార్మిక సంఘాల పిలుపు లో భాగంగా సిఐటియు, ఐఎన్టియుసి జిల్లా కమిటీల ఆధ్వర్యంలో హనుమకొండ ఆర్ట్స్ కాలేజ్ ఆడిటోరియం నుండి కలెక్టరేట్ వరకు భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. లేబర్ కోడులను రద్దు చేయాలని, మోడీ ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలి, కార్మిక సంఘాల ఐక్యత వర్ధిల్లాలి, ధరలను నియంత్రించాలంటూ పెద్ద ఎత్తున దారి పొడవునా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు టీ. ఉప్పలయ్య అధ్యక్షతన అధ్యక్షతన సభ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు కూర వెంకటేశ్వర్లు లు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేశారని విమర్శించారు.కార్మికులు యూనియన్ ఏర్పాటు చేసుకునే హక్కును ప్రశ్నార్థకం చేస్తూ కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చారని వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కార్మికుల 8 పనిగంటల పని దినాన్ని 12 గంటలకు పెంచి యాజమాన్యాలు యథేచ్ఛగా మరింత శ్రమ దోపిడీ చేసేవిధంగా అవకాశం కల్పించి కార్మికులను మోసం చేసిందని కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. ఫిక్స్డ్ టర్మ్ ఎంప్లాయ్ మెంట్ విధానం తీసుకువచ్చి కార్మిక హక్కులను కాలరాశారని మండిపడ్డారు. నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలపై జూలై 09 న జరిగే దేశవ్యాపిత సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. రైతులకు మద్దతు ధర కల్పించి స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని పనికి ఆహార పథకాన్ని 200 రోజుల కు పెంచి 600 రూపాయల కూలిని ఇవ్వాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు బోట్ల చక్రపాణి, బి మహేష్, ఎన్ రజిత, బి సంపత్, ఏ యాకయ్య, మంద మల్లేశం, డి. భాను నాయక్,ఐఎన్టియుసి ఆశా యూనియన్ నాయకులు మైముదా, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దోగ్గేల తిరుపతి, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య, కే కుమారస్వామి వై బాబు యాకూబీ, కల్పన, జే.శ్వేత, లీల తదితరులు పాల్గొన్నారు







# జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు రోగులకు పండ్లు పంపిణీ.

*శాయంపేట, మే 20, (ప్రభాతవార్త)*

ప్రముఖ సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజును పురస్కరించుకొని మండల కేంద్రంలో జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్స్ మండల అధ్యక్షులు దాసరి నరేష్ ఆధ్వర్యంలో ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఈ వేడుకకు సామాజిక సేవకుడు అమ్మ అశోక్ హాజరయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అశోక్ తో పాటు ఎన్టీఆర్ ఫ్యాన్స్, డాక్టర్లు కలిసి రోగులకు పండ్ల పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ జూనియర్ ఎన్టీఆర్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుని వేడుకున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దాసరి విష్ణు, సొల్లేటి సతీష్,ప్రణయ్,సాయి,నాగరాజు మోహన్,పవన్ పాల్గొన్నారు.



# ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య.

### ప్రిన్సిపాల్ కందగట్ల కోటేష్.

*శాయంపేట, మే 20, (ప్రభాతవార్త)*

నాణ్యమైన విద్య,ఉత్తమ ఫలితాల కోసం విద్యార్థులు ప్రభుత్వ కళాశాలల్లోనే చేరాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కందగట్ల కోటేష్ అన్నారు.మంగళవారం శాయంపేట మండలం మైలారం గ్రామంలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే చేర్పించాలని ప్రచారం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ మేరకు గ్రామంలోని విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి వారి పిల్లలను ప్రభుత్వ కళాశాలలోనే చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా కోటేష్ మాట్లాడుతూ విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, స్కాలర్ షిప్ తో పాటు విశాలమైన తరగతి గదులు, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందంతో ప్రభుత్వ కళాశాలలో బోధన



తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వేణు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు వచ్చేనా.

### లబ్ధిదారుల్లో అయోమయం

*(పరకాల ప్రభాత వార్త)*

గ్రామాల్లో ఇందిరమ్మ లొల్లి కొనసాగుతుంది. ఎవరకి ఇందిరమ్మ ఇల్లు వస్తాయో ఎవరికి రావో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. మొదట అధికారులు సర్వే నిర్వహించి అర్హులని ఎంపిక చేస్తారని ప్రకటించగా అనంతరం సంబంధిత అధికార పార్టీల నాయకులు సిఫారసు చేసిన వారికి ఇల్లు వచ్చేలా చూడాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. ఈ కారణంగా గతంలో అధికారులు నిర్వహించిన అర్హుల జాబితాను పక్కన పెట్టినట్లు సమాచారం. ప్రధానంగా గ్రామాల్లో మున్సిపల్ పరిధిలోని వార్డులలో గల ఇందిరమ్మ కమిటీలు సూచించిన వారికి ఇందిరమ్మ ఇల్లు వచ్చే అవకాశాలు అధికంగా ఉన్నాయి.ఇక్కడ అసలు సమస్య ఆరంభం అవుతుంది. నాయకుల మధ్య సమన్వయం లేకపోవటం, నియోజకవర్గానికి కేటాయించిన 3500 ఇండ్లు ఏ మాత్రం సరిపోయే అవకాశం లేదు. అధికారపార్టీ నాయకులు సమన్వయంతో అర్హుల జాబితాను సిఫారసు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# సీఈఓ కు,కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు అధికారుల షోకాజు నోటీస్

**వార్త కథనంపై స్పందించిన జిల్లా అధికార యంత్రాంగం...**

**కొనుగోలు కేంద్రాలు ఎఫ్ఏక్యు పాటించని ధాన్యాన్ని కొనుగోలు చేస్తే కఠిన చర్యలు..**

**మిల్లును అన్ని కోణాల్లో తనిఖీ చేసిన అధికారులు..**

**.రైతుల ధాన్యం సరిగా లేదంటూ నిర్ధారణ..**

**రైతులు నిబంధనల మేరకు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి..**

**సివిల్ సప్లై డిఎం రాంపతి నాయక్.**

ఏటూరునాగారం ప్రభాతవార్త,

అన్నదాత అరణ్య ఆరోధన అంటూ ప్రభాత వార్త దినపత్రికలో వచ్చిన కథనానికి అధికారుల స్పందించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు విక్రయించిన ధాన్యం దిగుమతి విషయంలో మిల్లరు కోతలు విధించారంటూ వచ్చిన వార్తా కథనంపై జిల్లా అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. ఈ క్రమంలో ఎక్కల ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు,



ఏటూరునాగారం పిఏసిఎస్ సిఈఓ ధాన్యం కొనుగోలు విషయంలో నిరక్ష ్యంగా వ్యవహరించినట్లు గుర్తించి జిల్లా అధికారులు వారికి షోకాజు నోటీసు ఇచ్చారు. ఎఫ్ ఏ క్యు నిబంధనలు పాటించకుండా కొనుగోలు చేసిన ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. ఏటూరు నాగారం పిఏసిఎస్ పరిధిలో ఉన్న ఎక్కల ధాన్యం కొనుగోలు సెంటర్లో రైతులు 800 బస్తాల ధ్యాన్య తీసుకురాగా సెంటర్ నిర్వాహకులు తూకం వేసి ట్రక్ షీట్లో వివరాలు నమోదు చేసి పసర గ్రామంలోని లక్ష్మీ శ్రీ గణపతి రైస్ మిల్ కు లారీలో తరలించారు. మిల్లు నిర్వాహకులు ధాన్యం ఎఫ్ ఏ క్యూ నిబంధనలకు లోబడి లేదని, ధాన్యం దించుకోమని, 10 కిలోలు కోత విధిస్తామని, అది కూడా రాతపూర్వకంగా రైతులు సమతిస్తేనే దింపుకుంటామని, చెప్పి అగ్రిమెంట్ చేసుకున్నారని రైతులు తెలిపారు. ఈ విషయాన్ని రైతులు ప్రభాతవార్త దృష్టికి తీసుకురాగా, మంగళవారం వార్త జిల్లా టాబ్లాయిడ్ లో "అన్నదాత అరణ్య రోదన" అనే వార్త కథనం ప్రచురితమైంది. దీనితో స్పందించిన జిల్లా అధికార యంత్రాంగం సివిల్ సప్లై డిఎం రామ్పతి నాయక్ ఇద్దరు డీటీలు, పిఏసిఎస్ సీఈవో, సెంటర్ నిర్వాహకురాలు, తూనికల కొలతల అధికారులు మంగళవారం మిల్లుకు చేరుకుని అన్ని కోణాల్లో మిల్లును తనిఖీ చేశారు. తూనిక కొలతల అధికారులు వే బ్రిడ్జిని సైతం పరిశీలించారు. సివిల్ సప్లై అధికారులు రైతులు తెచ్చిన ధాన్యాన్ని పరిశీలించి ధాన్యము ఎఫ్ ఏ క్యూ నిబంధనల మేరకు లేదని నిర్ధారించారు. నిబంధనలకు లోబడి లేని ధాన్యాన్ని ఎందుకు కొనుగోలు చేసి మిల్లర్ కు పంపించారంటూ అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకురాలిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ పిఏసిఎస్ సీఈఓ కు కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు షోకాజు నోటీసు జారీ చేశారు. ఈ సందర్భంగా సివిల్ సప్లై ములుగు జిల్లా మేనేజర్ ర్నాపతి నాయక్ మాట్లాడుతూ, రైతులు ధాన్యం నిబంధనల మేరకు తీసుకురావాలని, నిబంధనల మేరకు ఉన్న ధాన్యం ను మిల్లర్లు కటింగ్ చేస్తే వారిపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. లక్ష్మీ శ్రీ గణపతి రైస్ మిల్లుకు ఎక్కెల ధాన్యం కొనుగోలు కేంద్రం నుండి తీసుకు వచ్చిన వరి ధాన్యం ఎఫ్ ఏ క్యూ నిబంధనల మేరకు లేదని, అందుకే మిల్లరు కోతలు విధిస్తాం అనడం, దానికి రైతులు ఒప్పుకున్నారని ఆయన తెలిపారు. అయితే రైతులు నిబంధన మేరకు తీసుకువచ్చిన ధాన్యం మిల్లర్లు కటింగ్ చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. జిల్లాలోని రైతులు కూడా ధాన్యమును ఆరబెట్టి తాలు, మట్టి లేకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, అన్ని పరిశీలించాకనే ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యం తీసుకోవాలని ఆయన సూచించారు.

## కాంగ్రేస్ మండల అధ్యక్షబరీలో కోడిసతీష్,,!!

**ఎన్నికల అధికారికి నామినేషన్ దాఖలుచేసిన అభ్యర్థి,**

**మండలయూత్ ప్రసిడెంట్ గా అనుభవం**

**కాంగ్రేసు పార్టీలో నోట్లోనాలుకవలె పనిచేశా**

తాడ్వాయి ప్రభాతవార్త మే 20

కాంగ్రేసు మండల అద్యక్షపదవికి నామినేషన్ దాఖల్ చేసినట్లు కొడిసతీష్ విలేకర్లకు తెలిపారు. తాడ్వాయి కాంగ్రేసు మండల అద్యక్షపదవికి చాలామంది అభ్యర్థులు పోటికి నామినేషన్ ఎన్నికల రిటర్నింగ్ అదికారికి నామినేషన్ పత్రాలను హమర్పించీనట్లు తెలిపారు ములుగుజిల్లాలోని అన్నిమండలాల అద్యక్షల స్తానాలకు ఎన్నికలను అదిస్టానం నిర్వహిస్తుంది, ఈక్రమంలో మండలంలోని కాటాపురం గ్రామస్థుడు కోడిసతీష్ ఆదివాసి నాయకపోడు చదువుకున్న విద్యవంతుడిగా విజ్ఞానవంతుడు ప్రతిభగల వ్యక్తిగా ఎదిగాడు. ఉన్నతచదువులు ఎమ్మెసి, ఎం ఎస్ డబ్లూ చేశాడు 17 ఏండ్లకాలంగా కాంగ్రేసు పార్టీకి సేవలు అందిస్తువస్తును, మండల, జిల్లా అబిస్టానంకు చేదోడు వాదోడుగా ఉఅటున్నాను అనితెలిపారు ఆదివాసీనాయకపోడు నుంచి మండల అద్యక్షబరిలో నిలిచిన నన్ను చదువుకున్న విద్యావేత్తగా అదిస్టానం గుర్తించాలని కోరారు. మండల వ్యాప్తంగా అందరితో కలసి మెలసి పనిచేశాన్నారు ములుగుజిల్లా అదీస్టానం తననుగుర్తించాలని కోరుతున్నట్లు తెలిపారు గ్రామాల వారిగా నాయకులు, కార్యకర్తలు తనసేవలను తెలుసుకుని ఎన్నికయ్యే విదంగా చూడాలని కోరారు. అందరినోట్లో నాలుకవలె కలసిమెలసి పనిచేసినట్లు తెలిపారు. నాయకులు, సీనియర్లు, జిల్లానాయకులు నాపై ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అందరికి రెండుచేతులు ఎత్తివేడుకుంటున్నానని కోడిసతీష్ తెలిపారు.



## పంచాయతీ కార్యదర్శుల శిక్షణ విజయవంతం

ములుగు, మే 20, ప్రభాతవార్త :



భారత ప్రభుత్వం పరిపాలనా సంస్కరణలు మరియు ప్రజా ఫిర్యాదుల విభాగం సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల మంత్రిత్వ శాఖ సహకారంతో, డా. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ, తెలంగాణ ఏర్పాటు చేసిన 'సమాచార హక్కు మరియు గ్రామసభ కోసం సామర్థ్య నిర్మాణంపై కేంద్రం పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ, తెలంగాణ భాగస్వామ్యంతో హనుమకొండ ప్రాంతీయ శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శుల కోసం నిర్వహించిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమం విజయవంతంగా పూర్తయ్యింది. జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్ ముఖ్య అతిథిగా హాజరైన ఈ శిక్షణలో తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, గ్రామ సభ పాత్ర, ప్రజల భాగస్వామ్యం, సమాచార హక్కు చట్టం, పారదర్శకత, వివిధ శాఖల సమన్వయం, మహిళా మరియు శిశు స్నేహపూర్వక గ్రామ పంచాయతీలు, మహిళా సాధికారత, బాలల హక్కులు వంటి అంశాలపై అవగాహన కల్పించారు.

మొదటి రోజు గ్రామ పంచాయతీ స్థాయిలో పారదర్శకత, సమాచార హక్కు చట్టం, గ్రామ సభ ప్రాముఖ్యత, మహిళా గ్రామ సభలు, పంచాయతీ కార్యదర్శి పాత్రపై నిపుణులు చర్చించారు. రెండవ రోజు పంచాయతీ కార్యదర్శి ఎన్నికైన ప్రజాప్రతినిధులకు సమాచార భాగస్వామిగా ఎలా ఉండగలరు, ఉత్తమ విధానాలు, బాలల హక్కులు, సవాళ్లు మరియు వాటి పరిష్కారాలపై చర్చించారు. కార్యక్రమంలో ములుగు జిల్లాకు చెందిన 40 మంది పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ఓ దేవరాజ్ మరియు ములుగు ఎంపీడీవో రామకృష్ణా ఎం పి ఓ ప్రకాశ్ , రిటైర్డ్ ఎంపీడీవో మోహన కృష్ణ, ప్రాంతీయ శిక్షణ కేంద్రం హన్మకొండ ప్రతినిధి రవి పాల్గొని సర్టిఫికెట్లు అందజేశారు. ఈ శిక్షణను విజయవంతంగా నిర్వహించినందుకు డాక్టర్ ఎం.సి.ఆర్. మానవ వనరుల అభివృద్ధి సంస్థను జిల్లా యంత్రాంగం అభినందించింది.




## జవహర్ నగర్ మోడల్ స్కూలుకు మరమ్మతులు చేయరా !

**కనీస సౌకర్యాలు లేక విద్యార్థుల అవస్థలు**

**శిధిలమైన ఫ్లోరింగ్, టాయిలెట్లు**

ములుగు, మే 20, ప్రభాతవార్త :




ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని జవహర్ నగర్ మోడల్ స్కూల్ లో ఫ్లోరింగు టాయిలెట్స్, శిధిలావస్థకు చేరుకున్నాయి. కనీస మరమ్మతులకు నోచుకోకపోవడంతో విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. వివరాలలోకి వెళితే.., జవహర్ నగర్ మోడల్ స్కూల్లో సుమారు 250 మంది విద్యార్థులు ఆరవ తరగతి నుండి 12వ తరగతి వరకు చదువుకుంటున్నారు. అయితే గతంలో ఫ్లోరింగ్ శాబాది బండలు ఏగుడు దిగుడై పాడైపోయాయి. కొన్నిచోట్ల షాబాద్ బండలు పగిలీ శిథిలవస్థకు చేరుకున్నాయి. అమ్మ దర్శ పాఠశాలలో రూ. 6 లక్షల నిధులు మంజూరు కాగా, కాంట్రాక్టర్ ఎలక్ట్రిఫికేషన్, వాటర్ ప్లాంట్, కొన్ని టాయిలెట్స్ మరమ్మతులు చేపట్టారు. నిధులు సరిపడా లేనందున వరండా ఫ్లోరింగ్ పనులను చేపట్టనట్లు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం మోడల్ పాఠశాలలో భవనం పై అంతస్తులో ఉన్న మరుగుదొడ్లు శిధిలమై ఉన్నాయి. గ్రౌండ్ ఫ్లోర్ లో వరండా షాబాద్ బండలు శిథిలమైపోయి, విద్యార్థులు నడిచే క్రమంలో కాళ్లకు గాయాలయ్యే పరిస్థితి నెలకొంది. మోడల్ స్కూల్లో వందల సంఖ్యలో విద్యాబుద్ధులు నేర్చుకునే సరస్వతి నిలయంలో విద్యార్థులకు కనీస సౌకర్యాలు లేకపోవడంతో నానా అవస్థలు పడే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, పాఠశాలలో మరుగుదొడ్లను, వరండాలోని ఫ్లోరింగ్ ను మరమ్మతులు చేయాలని పలువురు కోరుతున్నారు.

## మంత్రి సీతక్క నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

**శ్రమ శక్తి అవార్డు గ్రహీత శానబోయిన అశోక్**

ములుగు, మే 20, ప్రభాతవార్త :

ములుగు జిల్లా కేంద్రం లో మంత్రివర్యులు క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సంస్థగత ఎన్నికల ములుగు జిల్లా ఇంఛార్జి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి పున్న కైలాష్ నేత గారికీ " కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ మరియు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్ మరియు పీసీసీ సభ్యులు మల్లాడి రాంరెడ్డి మరియు కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ సమక్షంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీలో పార్టీ నిర్ణయం మేరకు ఎలాంటి స్థాయిలోనైనా బాధ్యతలు ఇవ్వాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రమశక్తి అవార్డు గ్రహీత ఇంచర్ల మాజీ ఎంపీటీసీ" శానబోయిన అశోక్ఖిఖి దరఖాస్తు చేసుకోన్నారు. మంత్రివర్యులు శ్రీమతి సీతక్క నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పూర్తి కాలం కార్యకర్తగా పనిచేస్తానని ఈసందర్భంగా తెలియజేయడం జరిగింది.



# ఇల్లుకూలుతుంది,,,,మమ్మల్నిఆదుకోండి!!

**టైలర్ ఇస్మాయిల్ బార్యబీబీ**

**అదికారులకు విజ్ఞప్తీ,**

**కుటుంబపెద్ద మృతితో మాపోషనకష్టంగా ఉంది**

*తాడ్వాయి ప్రభాతవార్త మే 20*



మండలంలోని కాటాపురం రామాలయ వీదిలో ఉంటున్న షేక్ బిసి ఇల్లు కూలిపోయె విదంగా ఉందని ఆవేదన వ్యక్తం చేసింది,కుటుంబపోషకుడు టైలర్ ఇస్మాయిల్ అనారోగ్యంతో కొద్దిరోజుల కిందటమృతిచెందెను, కుటుంబాన్ని పోసించే వ్యక్తి మృతితో కుటుంబపోషన కష్టంగా మారింది కుట్టుమిషన్ బట్టలు కుడుతేనె పూటగడుస్తుందని ఆమెతెలిపింది. ఇంటిగోడలు వర్షానికి తడిసి కూలిపోయె విదంగా ఉందనితెలిపింది, ఎప్పుడుకూలుతుందో తెలియని దుస్థితి నెలకుందని ఆవేదన వ్యక్తంచేసింది ప్రమాదకరం ఉందని ఎప్పడు గాలిదుమారం వస్తె ఏరాత్రికూలుతుందో అనిభయందోళనలో ఉందని బీబీతెలిపింది కుమారుడు రియాజ్ ఎడాదికిందట అనారోగ్యంతో మృతిచెందెను అతని ఇద్దరుకూతుర్లను మేము పోసిస్తున్నాము, ఇప్పుడు పోషించె నాభర్తకూడ మృతిచెందాడు, ఇద్దరు మనుమరాళ్ళు నేను ఆడవాళ్లం మాకు ఇల్లు ఇప్పించగలరని కోరుతున్నాము.

# నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

**పసర సి.ఐ గద్ద రవీందర్.**

*గోవిందరావుపేట ప్రభాతవార్త.*



నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలపాత్ర కీలకమని సీసీ కెమెరాలు ఏర్పాటుతో, నేరాలను కట్టడి చేయవచ్చని, పసర సి.ఐ. రవీందర్ అన్నారు. మంగళవారం నాడు మండలంలోని బుస్సాపూర్ గ్రామంలో సీసీ కెమెరాలను పసర సి ఐ రవీందర్, పసర ఎస్ ఐ ఏ.కమలాకర్ తో కలిసి బుసాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, సీసీ కెమెరాలు నేర నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తాయని, మీ పరిసర ప్రాంతాల్లో ఇవి ఏర్పాటు చేసుకోవడం వల్ల అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించేందుకు ఇవి చాలా ఉపయోగకరమని, మండలంలోని, అన్ని గ్రామాల్లో, ప్రధాన కూడళ్లలో, మరియు గ్రామాల్లోని ప్రతి షాపుల ముందు , సీసీ కెమెరాలు పెట్టుకునే విధంగా ప్రణాళిక సిద్ధం చేశామని, తెలిపారు.సీసీ కెమెరాల ఏర్పాటులో , మండలంలోని ప్రజలు, వ్యాపారస్తులు, యువత, సహకరించాలని తెలిపారు.

# డాక్టర్ అన్నవరం కృష్ణమూర్తి 66వ జయంతి

*గోవిందరావుపేట ప్రభాతవార్త.*

స్వర్గీయ డాక్టర్ అన్నవరం కృష్ణమూర్తి 66వ జయంతి వేడుకలను మంగళవారం పసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ కృష్ణమూర్తి వారి ఏకైక కుమారుడు అన్నవరం ఇంద్ర శేఖర్ గోవిందరావుపేట, పసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పసర చౌరస్తాలో, మేడారం వెళ్లే ఆర్చి రోడ్లో కూరగాయల మార్కెట్లో, దాదాపు 200 మందికి పండ్లు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ, మ తండ్రి కృష్ణమూర్తి ఈ ప్రాంత ప్రజలకు ఆశజ్యోతిగా డాక్టర్ గా సుమారు రెండు దశబ్దాల కాలం పాటువారి, సేవలు, జ్ఞాపకాలు, ఈ ప్రాంత ప్రజలకు ఎప్పటికి మరచిపోరు అని తెలిపారు. డాక్టర్. మధు, డాక్టర్. సునీత, వైద్య సిబ్బంది జంపన్న, క్రిష్ణయ్య, వారి శిష్యులు సునీల్, ఉన్నారు.

# మల్లూరు గుట్టపై హుండీలో లెక్కింపు

*మంగపేట మే 20, ప్రభాతవార్త.*



మంగపేట మండలంలోని మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ శ్రీనృసింహస్వామి వారికీ భక్తులు సమర్పించిన కానుకలు మొక్కుబడులు హుండీలు .లెక్కింపు అనగా 57రోజులు మొత్తం హుండీలు .మొత్తం 15.లెక్కింపు చేయగా 10.26.410/పదిలక్షల ఇరవై ఆరువేల నాలుగు వందల పది రూపాయలు ఆదాయం సమకూరిందని హుండీలు ఏర్పాటు చేసిన స్థలాలు గర్భలయం వద్ద 6.ధ్వజస్థంభం వద్ద 2.పంచముఖ అంజానీయ స్వామి ఆలయం వద్ద .2.వెణుగోలస్వామి ఆలయం వద్ద 1.చింతామణి వద్ద 1.దైత అమ్మ వారి వద్ద 1.సత్యనారాయణస్వామి ఆలయం వద్ద 1.ద్వజస్థంభం వద్ద 1ఈకార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రావణపు సత్యనారాయణ గారు.పరిశీలకులుగా దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ కార్యాలయం నుండి .శేఖర్ దేవస్థానం అర్చకులు.సిబ్బంది.మణుగూరు.పాల్వంచ . కొత్తగూడెం.నుండిశ్రీవారి సేవ బృందం వారు గ్రామస్తులు.భక్తులు పాల్గొన్నారు హుండీ ల్లో వచ్చిన మిశ్రమ వెండి బంగారం మరల తిరిగి అందరి సమక్షంలో హుండీలో వేయటం జరిగింది.

# విత్తన చట్టంపై డీలర్స్‌కి అవగహన సదస్సు

**విత్తనాలు అమ్మేసమయంలో**

**జాగ్రత్తలు పాటించాలి ఏడీఏ**

*మంగపేట మే20, ప్రభాత వార్త*



మంగపేట మండలంలోని ఎరువులు , విత్తనాలు అమ్మే వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని ఏటూరునాగారం వ్యవసాయ సంచాలకులు అవినాష్ వర్మ అన్నారు. మంగళవారం రైతు వేదిక నందు మండలంలోని ఎరువులు విత్తనాలు పురుగు మందుల డీలర్లకు వానాకాలం సీజన్ కు సన్నాహక కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ సహాయ సంచాలకులు జాలిగపు అవినాశ్ వర్మ ఏటూరు నాగారం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఇందులో భాగంగా ఏ డి ఏ మాట్లాడుతూ డీలర్లు విధిగా ఎరువులు, విత్తన మరియు పురుగుమందుల చట్టాలకు లోబడి వ్యాపారాలు కొనసాగించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు విధిగా రసీదులు ఇవ్వాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చేరాలు, వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు డీలర్లు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ నగర సంకీర్తన

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*

మండలంలోని కేశవాపూర్ గ్రామంలో సోమవారం హనుమాన్ స్వాములు కలిసి ఘనంగా హనుమాన్ నగర సంకీర్తన నిర్వహించారు. హనుమాన్ దేవాలయం నుండి మొదలుకొని గ్రామ పురవీధులలో తిరిగి దేవాలయం వరకు కొనసాగింది. నగర సంకీర్తనకు స్త్రీలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. భక్తి భావ గీతాలతో జైశ్రీరామ్ జై హనుమాన్ అనే నినాదాలతో వీధులు మారుమోగాయి. ఈ సందర్భంగా హనుమాన్ భక్తులు మాట్లాడుతూ.. నగర సంకీర్తనకు వివిధ రకాలుగా సహకరించిన భక్తులకు ఆ భగవంతుని కృపాకటాక్షాలు వారి కుటుంబానికి వారికి కలుగాలని కోరారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు మల్లేష్ రవి, పాపన్న, స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## ఏటూరునాగారం వార్త

# వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఇన్ పుట్ డీలర్లకు విత్తన, ఎరువుల, పురుగు మందుల చట్టాలపై శిక్షణా కార్యక్రమం.

*ఏటూరునాగారం రూరల్,మే 20, ప్రభాత వార్త :*



మండలంలోని రైతు వేదిక నందు విత్తన, ఎరువుల, పురుగు మందుల డీలర్లకు వానాకాలం సీజన్ కు సంబంధించి సన్నాహక కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ సహాయ సంచాలకులు జాలిగపు అవినాష్ వర్మ ఏటూరునాగారం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఏడిఏ అవినాష్ వర్మ మాట్లాడుతూ, డీలర్లు




విధిగా విత్తన, ఎరువుల మరియు పురుగు మందుల చట్టాలకు లోబడి వ్యాపా రాలు కొనసాగిం చాలని, రైతులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు విధిగా రసీదులు ఇవ్వాలని సూచించారు. ప్రతి డీలర్ తన షాపులో కొనుగోలులో రైతులు తీసుకోవలసిన సూచనలను తెలిపే ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే రైతులు కూడా ఆధీకృత డీలర్ల వద్దని ఎరువులు విత్తనాలు పురుగుమందులు కొనుగోలు చేయాలని, తప్పనిసరిగా రసీదులు తీసుకోవాలని తెలియజేశారు. ప్రతి డీలర్ విధిగా నిబంధనలను పాటించాలని, లేని యెడల శాఖాపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆర్ వేణుగోపాల్, వ్యవసాయ విస్తరణ అధికారులు రవికుమార్, రాజు మరియు డీలర్లు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకోసమే ఇసుక వాడకం,,!!

**పెదలకు నీడనివ్వనున్న ఇండ్ల నిర్మాణం ప్రభుత్వ**

**అనుమతి మేరకె ఇసుక; డి టీ**

*తాడ్వాయి ప్రభాతవార్త (మే20 )*

పేదలకోసం ప్రభుత్వం నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లకోసమె ఇసుకను వాడుతున్నారు..జంపన్నవాగులో ఇసుకను అనుమతులు లేకుండా లారీలలో తరలిస్తున్నారు. ఆరోపనలు వస్తున్న క్రమంలో రెవిన్యు అదికారులు స్పందించారు. ఇసుకను అనుమతి మేరకె ఇస్తున్నామని అధికారులు తెలిపారు, అదికూడ లిమిటేషన్ మేరకె తీసుకెల్తున్నారని తెలిపారు. జిల్లాకేంద్రం సమీపంలొని గ్రామాలకు రవాణా చేర్తున్నారు.ఏది ఏమై ప్పటికి ఇండ్లనిర్మాణం ఎన్నిరోజులైతె పడుతుందో అన్నిరోజులు జంపమ్నవాగు ఇరుకను వాటడం జరుగుతుందని ఈక్రమంలొ ప్రతీరోజు ఇసుకను తీసుకెల్లుతున్నారు అనుమతులు ఉన్నాయని డ్రైవర్లుచెప్పడం జరిగింది, ..ఇసుకరవారణపై డి టి వివరణ,,!!ఇసుకను ఇందిరమ్మ ఇండ్లకు కావాలని అంటేనె అనుమతులు ఇచ్చాము డి టి సురేష్ బాబును వివరణ అడుగుతె తెలిపారు ములుగు జిల్లాలో ఏమండలంలో ఇందిరమ్మ ఇండ్లునిర్మిస్తె ఆ గ్రామానికి ఇసుక అవసరం ఉంటుంది ఒక కంట్రాక్టర్ కు అప్పగిస్తు రెవిన్యూ అధికారులు అనుమతులు ఇవ్వడం జసుగుతుంద అనారు.

# పరిశీలిస్తూ... అప్పటికపుడే వాకి టాకీ ద్వారా ఆదేశాలిస్తూ

కాళేశ్వరం, మే 20, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సరస్వతి పుష్కరాలలో భాగంగా 6వ రోజు కాళేశ్వరంలో ఏర్పాట్లును పరిశీలించారు. మంగళవారం కాళేశ్వరంలో పుష్కరాల సందర్భంగా ఏర్పాటు చేసిన తాత్కాలిక బస్టాండ్ ను పరిశీలించారు. భక్తుల రద్దీ బస్సుల ఏర్పాటు వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. తాత్కాలిక బస్టాండ్ నుండి పుష్కర ఘాట్ వరకు 40 షటిల్ బస్సులును ఉచితంగా నడుపుతున్నామని ఆర్టీసీ అధికారులు తెలిపారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరాయంగా బస్సు సర్వీసులను కొనసాగించాలని ఆదేశించారు. బాలింత మహిళలు కోసం ఏర్పాటు చేసిన బ్రెస్ట్ ఫీడింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ప్రయాణికులకు బస్సుల సమయ వివరాలను ఎప్పటికప్పుడు మైకు ద్వారా అనౌన్సు చేయాలని ఆదేశించారు. అనంతరం ఆలయంలో భక్తుల రద్దీని పరిశీలించి భక్తులు క్యూ లైన్ లో ఎక్కువ సమయం వేచి చూడకుండా త్వరగా దర్శనం అయ్యేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. రెండు క్యూ లైన్లలో భక్తులను దర్శనానికి అనుమతించాలని తద్వారా రద్దీ నియంత్రణ జరుగుతుందని తెలిపారు. అనంతరం సరస్వతి



పుష్కర ఘాట్ ను పరిశీలించి అక్కడి నుండి హెలిప్యాడ్ జాయ్ రైడ్స్ వద్దకు చేరుకొని జాయ్ రైడ్స్ కు వచ్చే ప్రయాణికులను జాయ్ రైడ్ గురించి అడిగి తెలుసుకున్నారు. హెలిప్యాడ్ జాయ్ రైడ్స్ కు పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలని ప్రధాన కూడలిలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అక్కడి నుండి సరస్వతి ఘాట్ చేరుకొని ఘాట్ వద్ద కొనసాగుతున్న పారిశుధ్య పనులు, మంచినీరు సరఫరా, బట్టలు మార్చుకొను గదులను పరిశీలించి సౌకర్యాలు కల్పనపై భక్తులను ఏర్పాటు చేసిన సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎప్పటి కప్పుడు పారిశుధ్య పనులు చేపట్టి పరిశుభ్ర చేయాలని ఆదేశించారు. సింగరేణి రెస్క్యూ సిబ్బంది తో మాట్లాడి వారి సేవలను అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుండి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే తో కలిసి మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్షణ బోటు ద్వారా గోదావరిలో ప్రయాణం చేసి గోదావరి వరద ప్రవాహం భక్తులకోసం ఏర్పాటు చేసిన బారికేడింగ్, సంగమంలో గజ ఈత గాళ్ళు పహారాను పరిశీలించారు. సరస్వతి ఘాట్ నుండి గోదావరిలో త్రివేణి సంగమం, గోదావరి నది అవతలి ప్రాంతాలను ఏర్పాట్లును పరిశీలించారు. గోదావరి నీటిలో విధులు నిర్వహిస్తున్న గజ ఈత గాళ్ల సేవలను అభినందించారు. భక్తుల సౌకర్యార్థం గోదావరి నది పై భాగంలో సైతం బారికేడింగ్ చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. అనంతరం సరస్వతి ఘాట్ లో భక్తుల సూచనల మేరకు సరస్వతి ఘాట్ దిగువ తక్షణ వైద్య సేవలు అందుబాటులో ఉండే విధంగా అంబులెన్స్ ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్ విజయ లక్ష్మీ ౣ, మత్స్యశాఖ అధికారి విజయ్ కుమార్, సిబ్బంది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

చెన్నారావుపేట, మే 20, ప్రభాతవార్త



ఉపాధ్యాయులు వృత్యంతర శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారిణి బైరి సరళ అన్నారు. మండలంలోని చెన్నారావుపేట గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు వృత్యాంతర శిక్షణ కార్యక్రమాలను జయముఖి ఇంజనీరింగ్ కాలేజిలో మండల విద్యాశాఖ అధికారి బైరి సరళ ప్రారంభించారు. ఈ శిక్షణ కార్యక్రమాలు ఐదు రోజులు జరుగుతాయని ఎంఈవో తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంను ఉద్దేశించి ఎంఈవో మాట్లాడుతూ ఉపాధ్యాయులు వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఎంఈవో బైరి సరళ తెలిపారు ఈ శిక్షణ కార్యక్రమాలను పాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జయముఖి కాలేజి ప్రిన్సిపాల్ హమీద్‌పాషా, కాలేజి డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, రిసోర్స్ పర్సన్‌లు సునీత, రవి, సుభాష్, కొమురయ్య, వెంకన్న, రవి, సత్యనారాయణ, విజేందర్‌రావు, ప్రాథమిక పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎంఆర్‌సి సిబ్బంది, సీఆర్పిలు, ఐఈఆర్పిలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు సామార్థ్యం పెంపొందించుకోవాలి

దుగ్గొండి, మే 20, ప్రభాతవార్త

ఉపాధ్యాయులు సామార్థ్యం పెంపొందించుకోవాలని మండల విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. దుగ్గొండి ప్రభుత్వ హైస్కూల్‌లో మంగళవారం మండల స్థాయి ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు ఇన్‌సర్వీస్ ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల స్థాయికి వెళ్లి బోధిస్తేనే మంచి ఫలితాలు వస్తాయన్నారు. పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచే విధంగా చేయాలన్నారు. విద్యార్థులందరు ప్రతి రోజుకు పాఠశాలకు హాజరయ్యేలా ప్రోత్సహించాలన్నారు. ప్రతి రోజు విద్యార్థులలో కనీస సామార్థ్యాలు సాధింప చేస్తూ తరగతి గదిలో అభ్యాసన ఫలితాలను సాధించేలా కృషి చేయాలన్నారు. తెలుగు, ఆంగ్లం, గణితం, పరిసరాల విజ్ఞానం, విద్యాసామార్థ్యం, ఎఫ్‌ఎల్‌ఎన్‌లపై రిసోర్స్ పర్సన్ ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రధానోపాధ్యాయులు ఎలుగొండ రామస్వామి, జ్యోతిలక్ష్మి, ఆర్పిలు శ్రీనివాస్, రఘుపతి, రాజయ్య, శ్రీవిద్య, రామకృష్ణ తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నవరత్న మాల హారతి మహోత్సవంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు

కాళేశ్వరం, మే 20, ప్రభాతవార్త



6వ రోజు సరస్వతి నవరత్న మాలా హారతి మహోత్సవంలో రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ప్రకాశవంతమైన దేవీ ఆరాధనకు కేంద్రంగా నిలిచిన సరస్వతి నవరత్న మాలా హారతి మహోత్సవం 6వ రోజు మంగళవారం అత్యంత ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా, రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు విచ్చేసి సరస్వతి అమ్మవారి హారతిని వీక్షి ంచి దివ్యదర్శనం పొందారు. సరస్వతి అమ్మవారికి రాష్ట్ర ప్రజల శాంతి, సౌభాగ్యం, అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు తెలిపారు. ఇలాంటి ఆధ్యాత్మిక హారతి, ధార్మిక ఉత్సవాలు సమాజంలో సానుకూల చైతన్యాన్ని కలిగిస్తాయని అన్నారు. నేటితో సరస్వతి పుష్కరాలు ప్రారభమై ఆరు రోజులు అయ్యిందని, ప్రతి రోజు లక్షలాది మంది పుష్కర స్నానాలు ఆచరించి కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకున్నారని తెలిపారు. గత 6 రోజులుగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే లు పుష్కరాల ఏర్పాట్లు పర్యవేక్షణ చేస్తూ భక్తులకు సౌకర్యాలు కల్పనపై ప్రత్యేక ఫోకస్ చేస్తున్నారని ఏర్పాట్లు పట్ల హర్షం వ్యక్తం చేశారు. రానున్న 6 రోజులు చాలా ముఖ్యమని భక్తులు రద్దీ పెరిగే ఆవకాశం ఉందని ఎలాంటి లోటుపాట్లు రానీయొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంటిలిజెన్స్ డిజి శివధర్ రెడ్డి దంపతులు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ దంపతులు, తల్లిదండ్రులు, ఎస్పి కిరణ్ ఖరే, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

### -నల్లబెల్లి మండల విద్యాశాఖ అధికారి అనురాధ

నల్లబెల్లి, మే 20, ప్రభాతవార్త



ఉపాధ్యాయుల సామర్థ్య పెంపుదల కోసం నిర్వహిస్తున్న ఐదు రోజుల వృత్యంతర శిక్షణ కార్యక్రమాన్ని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులందరు సద్వినియోగం చేసుకొని ఉత్తమ పలితాలు సాధించాలని నల్లబెల్లి మండల విద్యాశాఖ అధికారి అనురాధ సూచించారు. మంగళవారం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఐదు రోజుల మండల స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని జడ్పిహెచ్‌ఎస్ నల్లబెల్లిలో ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చివే ప్రతీ విద్యార్థికి తెలుగు, ఆంగ్లం, గణితంలో కనీస సామార్థ్యాలు సాధించాలని, అందుకోసం ఉద్దేశించిన ఎఫ్‌ఎల్‌ఎన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని అన్నారు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా విద్యలో కూడా మార్పులు అవసరమని అందుకు గాను ఏఐ ఆధారిత బోధనను కూడా ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సౌకర్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వ పాటశాలల పట్ల నమ్మకాన్ని పాఠశాలల్లో నమోదును పెంచాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల కోసం ప్రభుత్వం ఎన్నో సౌకర్యాలు కల్పిస్తున్నదని, ఈ విద్య సంవత్సరం నుండి 1 నుండి 5వ తరగతి విద్యార్థులకు కూడా నోటు పుస్తకాలు ఇస్తున్నదని, ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని, ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థుల సామార్థ్యాల పెంపుకోసం కృషి చేయాలని కోరారు. జూన్ 6 నుండి ప్రారంభమయ్యే బడిబాట కార్యక్రమంలో సమాజంలోని అన్ని వర్గాలను భాగస్వామ్యం చేసి, విద్యార్థుల నమోదును పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి కాంప్లెక్స్ హెచ్‌ఎం వసంత, మేడిపల్లి కాంప్లెక్స్ హెచ్‌ఎం కృష్ణమూర్తి, మండల రిసోర్స్ పర్సన్లు సతీష్, బిక్షపతి, బద్రీనాథ్, నాగరాజు, శ్రీనివాస్, రాజిరెడ్డి, బ్రహ్మచారి, లింగమూర్తి, మండలంలోని ఎల్‌ఎఫ్‌ఎల్‌హెచ్‌ఎంలు, ఎస్జీటీ ఉపాధ్యాయులు, సీఆర్పిలు, ఎమార్పిలు సిబ్బంది పాల్గొన్నారు.

## బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

దుగ్గొండి, మే 20, ప్రభాతవార్త



బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి అన్నారు. మండలంలోని దేశాయిపల్లి గ్రామంలో మంగళవారం దుగ్గొండి హైస్కూల్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో చేరాలని విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. బడిమానేసిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే ఉచిత విద్య మధ్యాహ్న భోజనం రవాణా సైకర్యం, పాఠ్యపుస్తకాలు, దుస్తూలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్‌కె. అహ్మద్, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

## పుట్టిన రోజు సందర్భంగా మొక్క నాటే కార్యక్రమం

చెన్నారావుపేట, మే 20, ప్రభాతవార్త

మండలంలోని పాతముగ్ధుంపురం గ్రామంలో పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. గ్రామ మాజీ సర్పంచ్ సుంకరి లావణ్య సాంబయ్య కూతురు వైష్ణవి పుట్టిన రోజు వేడుకలు మంగళవారం జరిగాయి. ఈ వేడుకలను పురస్కరించుకొని గుర్తుగా మాజీ సర్పంచ్ తన కూతురుతో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలన్నారు.

# వరి సాగుతో భూగర్భ జలాల క్షీణతపై అవగాహన సదస్సు

నడికూడ, మే 20,ప్రభాతవా

మ్తండలంలోని వరికోల్ గ్రామ రైతు వేదికలో వ్యవసాయ శాస్త్రవేత్తలు డా"హరికృష్ణ,గోపిక ల ఆధ్వర్యంలో మంగళవారం రైతు ముంగిట్లో శాస్త్ర వేత్తలు అనే కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి 6 అంశాల పైన ఉద్దేశించి మాట్లాడటం జరిగింది. వాటిలో ముఖ్యంగా యూరియాని తగ్గించి వాడటం పంట మార్పిడి విధానం, చెట్ల పెంపకం యొక్క ఆవశ్యకత ,రసీదులను భద్ర పర్చడం, అంశాలపై చర్చించారు. యూరియాను అధిక మోతాదులో వాడటం వల్ల నేల యొక్క ఆమ్ల తత్వం పెరిగి నేలలోని సూక్ష్మ జీవులు నశించడమే కాకుండా ఇతర పోషకాలను పంట తీసు కోకుండా చేసి దిగుబడులను తగ్గిస్తాయి. కాబట్టి యూరియా సిఫారసు చేసిన మేరకు 3 నుండి 4 దఫాలుగా ఇతర పోషకాలతో కలిపి వేసుకోవాలి. వాతా వరణ మార్పులకు అనుగుణంగా పంట మార్పిడి విధానం ద్వారా నేలసారాన్ని సహజ సిద్ధంగా పెంచే పప్పు ధాన్యపు పంటలు, నూనెగింజ పంటలను మరియు నీటిని తక్కువగా వినియోగించుకునే చిరు ధాన్య పంటలను వరి తర్వాత యాసంగిలో వేసుకున్నట్లయితే అధిక దిగుబడులను సాధించవచ్చు. నీటిని ఆదా చేసే యాజమాన్య పద్ధతులైన సూక్ష్మ బింధు సేద్యం మరియు మల్చింగ్ ద్వారా 50 నుండి 60 శాతం నీటిని సంరక్షి ంచుకోవడమే కాక అధిక దిగుబడులను సాధించుకోవచ్చు. వరి సాగుచేసే నేలల్లో నీరు ఇంకే గుణం కోల్పోయి, భూగర్భ జలాల మట్టం తగ్గిపోతుంది. ఒక ఎకరం వరి సాగు చేసే నీళ్ళతో 3 ఎకరాల జొన్న, మొక్కజొన్న మరియు వేరుశనగ పంటలను సాగు చేసుకోవచ్చు. విపత్కర సమ యంలో నష్టం వాటిల్లితే ప్రభుత్వాలు ఇచ్చేటువంటి భీమా సాయం పొందాడానికై రసీదులను భద్రపర్చు కోవాలనీ శాస్త్ర వేత్తలు రైతుల కు అవగాహన కల్పించారు.ఈ కార్యక్ర మానికి ఖిహాజరైన మండల వ్యవసాయ అధికారి పోరిక జైసింగ్ మాట్లడుతూ తొలకరి వర్షాలకు జీలుగ, మరియు పెసర్లు, వరి నాట్లకు ముందు వేసుకొని భూమిలోనే 45 రోజుల తర్వాత కలియ దున్నడ వలన నేలలోని కర్బన పదార్థం పెరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు శ్రీమతి రజిత మరియు రఘు వంశీ అధిక సాంద్రత పత్తి సాగు పైన రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మాదారపు. రామకృష్ణ మరియు రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





# వరంగల్ వార్త

## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ బాధితులకు పరిహారం వెంటనే చెల్లించాలి.

**ఎస్సీ ఎస్టీ కేసులను సత్వరమే పరిష్కరించాలి**

**ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో అధికారులను ఆదేశించిన కలెక్టర్.**

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.**

వరంగల్ కలెక్టరేట్ మే 20 ప్రభాతవార్త :

ఎస్సీ, ఎస్టీ లు అత్యాచారం చేయబడిన బాధితులకు పరిహారం వెంటనే చెల్లించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమంతా అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ విజిలెస్ కమిటీ మీటింగ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ జి.సంధ్య రాణి, ఎస్సీ కార్పోరేషన్ అభివృద్ధి అధికారి భాగ్య లక్షి ్మ ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ మీటింగ్ సభ్యులు, సంబందిత అధికారులు పాల్గొని జిల్లాలో జరుగుతున్నా ఎస్సీ ఎస్టి ఎస్సీ ఎస్టీ



అట్రాసిటీ మరియు అత్యాచార కేసుల విషయంలో పరిహారం చెల్లింపు ఇతర సమస్యలపై సమీక్షి ంచడం జరిగింది. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పునరావ్రూ తమవుతున్న సమస్యలను నా దృష్టికి తీసుకురావడం జరిగిందని, అట్టి విషయాలలో చొరవ తీసుకొని తగు న్యాయం చేయుటకు పోలీస్ శాఖ రెవెన్యూ, సంబంధిత శాఖలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. నష్ట పరిహారం విషయానికొస్తే ప్రభుత్వం నుంచి రావలసిన పెండిగ్ నిదుల కోసం ప్రభుత్వానికి నివేదికలు పంపించామని, నిధులు మంజూరు అయిన వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల నష్ట పరిహారాన్ని చెల్లించగలమని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ సభ్యులు బిర్రు మహేందర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అనంతరం రాజీవ్ యువకిరణాలు అనే పథకంలో న్యాయం జరిగేలా చూడాలని వారు కోరారు. మహంకాళి యాదగిరి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు మరియు హాస్టల్స్ మెరుగుపరిచే విధంగా పర్యవేక్షణ ఉండాలని, సివిల్స్ రైట్ డే రోజు న అన్ని శాఖల మండల అధికారులు పాల్గొనేలా చూడాలని కోరారు.ఈ సందర్భంగా పాలకుర్తి విజయ్ కుమార్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీలో రాజకీయం ప్రమేయం లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. భూక్య హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ తమరి ఆధ్వర్యంలో ప్రభుత్వ స్కూళ్లలో నాణ్యమైన పౌష్ఠిక ఆహారం అందించుటలో ప్రభుత్వ స్కూలు మెరుగుపడ్డాయని అందుకు జిల్లా కలెక్టర్ గారికి అభినందనలు తెలిపారు. నామిండ్ల చిన్న స్వామి మాట్లాడుతూ ఎనుమాముల మార్కెట్ పరిధిలో మిర్చి యార్డ్ నుం వెస్టజీ అంతయు కాల్చడం వలన చుట్టూ ఉన్న ప్రాంతాలు పొల్యూషన్ కి లోనై అనారోగ్య బారిన పడుతున్నారని అట్టి విషయంపై చొరవ తీసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయలక్షి ్మ నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, వరంగల్ ఏసిపి నందిరాం నాయక్, మామునూరు ఏసిపి తిరుపతి, నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సంతోషి, సంబంధిత జిల్లా అధికారులు కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

## వరంగల్ మెడికవర్ హాస్పిటల్ లో అరుదైన శస్త్రచికిత్స

**ఒకే సమయంలో రెండు ప్రధాన మూత్రశయ శస్త్రచికిత్సలు చేసిన డాక్టర్ లు**

వరంగల్ కలెక్టరేట్ మే 20 ప్రభాతవార్త :



8 సంవత్సరాలుగా శరీరంలో ఉండిపోయిన, పూర్తిగా ఎన్క్రస్ట్ అయిన, విరిగిన డీజే స్టెంట్తో బాధపడుతున్న 42 ఏళ్ల వ్యక్తి కి వరంగల్ మెడికవర్ హాస్పిటల్స్ లో మంగళవారం అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తి చేశామని ప్రధాన వైద్యులు డా. డి. సిరీష్ భారద్వాజ్, కన్సల్టెంట్ యూరాలజిస్ట్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పలు కేంద్రాలలో మూత్రపిండం తొలగించాలన్న సలహాలు ఇచ్చిన సందర్భంలో మూత్రపిండాన్ని కాపాడుతూ ఒకే సమయంలో సుపెల్ పిసిఎన్ఎల్ ఓపెన్ సుప్రాప్యూబిక్ సిస్టోలిథోటమీను విజయవంతంగా నిర్వహించినట్లు ఆసుపత్రి వైద్యులు తెలిపారు. పేషంట్ గత ఆరు నెలలుగా తీవ్రమైన మూత్ర విసర్జన సమస్యలు, దిగువ మూత్ర పథం లక్షణాలు మరియు సుప్రాప్యూబిక్ నొప్పితో బాధపడుతున్నాడు. స్కానింగ్లో స్టెంట్ శరీరంలోనే ఉండి, పై భాగంలో 2116 మిమీ రీనల్ రాయి మరియు దిగువ భాగంలో 514231 మిమీ బ్లాడర్ రాయి ఉన్నట్లు గుర్తించబడింది. స్టెంట్ చివరి భాగం విరిగిపోయి బ్లాడర్లోకి జారిపోయింది. ఇది పి సి ఏ ఎల్ గ్రేడ్ ఫోర్త్ స్థాయికి సరిపడే తీవ్రమైన ఎన్క్రస్టేషన్ కేసుగా గుర్తించబడింది. ఈ క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటూ, మెడికవర్ వైద్య బృందం మూత్రపిండాన్ని తొలగించకుండా రక్షి ంచే వ్యూహం ఎంచుకుంది. సూపెన్ టిసిఎన్ఎల్ ద్వారా రీనల్ స్టోన్ తొలగింపు, పాత స్టెంట్ తొలగింపు మరియు రీస్టెంటింగ్ చేయబడింది. ఆపై బ్లాడర్ గోడ పలుచగా మరియు ట్రబెక్యులేటెడ్ ఉండటాన్ని దృష్టిలో పెట్టుకొని, ఓపెన్ సుప్రాప్యూబిక్ సిస్టోలిథోటమీ చేయాల్సి వచ్చింది. ఈ రెండు శస్త్రచికిత్సలు ఒకే సెషన్లో, ఒకే సర్జన్ చేత, రోగిని తిరిగి ఉంచాల్సిన అవసరం లేకుండా సుపైన్ పొజిషన్లో పూర్తయ్యాయి. పోస్ట్ఒపరేటివ్ సమయంలో పేషెంట్ కి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆరోగ్యంగా కోలుకున్నారు. రెండో వారం నాటికి పి.యు.సి తొలగించబడింది, నాల్గవ వారం నాటికి ఎస్ పిసి తొలగించబడింది. ప్రస్తుతం రోగి ఆరోగ్యంగా ఉన్నారు, సహజంగా మూత్ర విసర్జన జరుగుతోంది. ఆరు వారాల తర్వాత డీజే స్టెంట్ తొలగించి, మూత్రపిండాల పనితీరు అంచనాకు డి టి పి ఏ స్కాన్ చేయబడుతుంది. డా. డి. సిరీష్ భారద్వాజ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ శస్త్రచికిత్సలు సాధారణమైనవే కావచ్చు, ఒకే సెషన్లో, ఒకే సర్జన్ చేత, రోగిని తిరిగి ఉంచకుండా సుపైన్ ఈసీఎన్ఎల్ పద్ధతిలో నిర్వహించగలగడం ఒక ప్రత్యేకత. మూత్రపిండాన్ని రక్షి ంచగలగడం ఈ శస్త్రచికిత్స విజయానికి అసలైన విజయబిందువు. అని అన్నారు. ఈ అరుదైన శస్త్రచికిత్స మెడికవర్ హాస్పిటల్స్లో ఉన్న ఆధునిక వైద్య సౌకర్యాలు, నిపుణుల నైపుణ్యం, రోగి కేంద్రిత వైద్యంకు ఒక మైలురాయిగా నిలుస్తుంది.

## ఎక్త యాత్రకు మహిళలు తరలిరావాలి: బిజెపి మహిళ నేత అంబీర్ కవిత

భీమదేవరపల్లి మే 20 ప్రభాతవార్త:

హిందూ ఎక్త యాత్ర కు భారీగా తరలి రావాలని బిజెపి మహిళా నేత అంబిర్ కవిత పిలుపునిచ్చారు. మంగళ వారం రోజున బిజెపి నేత అంబిర్ కవిత మాట్లాడుతూ ఈనెల 22న హిందూ ఏక్తాయాత్ర కేంద్రం హోం శాఖ సహాయ మంత్రిఎంపీ బండి సంజయ్ పిలుపుమేరకు భీమదేవరపల్లి మండలం నుంచి వేలాది మహిళలు తరలిరావాలని యాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భ ంగా మండల బిజెపి అధ్యక్షులు శ్రీ రామోజీ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర పేరుతో ఉగ్రవాదులను కాల్చి చంపి దేశవ్యాప్తంగా మహిళా మణులకు ధైర్యమును ప్రధాని మోడీ నింపారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు శ్రీ రామోజీ శ్రీనివాస్ దొంగల వేణు, సుజాత దివ్య మంజుల విజయ స్వరూప శ్రీలత అనసూయ రజిత దేవరాజు పద్మ చర్మి పాల్గొన్నారు.



## బల్దియా 58వ డివిజన్లో అభివృద్ధి పనులు ప్రారంభం

వరంగల్ బ్యూరో , ప్రభాత వార్త

గ్రేటర్ వరంగల్ కార్పోరేషన్ పరిధి 58 వ డివిజన్ లో వడ్డేపల్లి ఎస్ సి కాలనీ లో జీ డబ్ల్యూ ఏం సి సాధారణ నిధులు రూ.30 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న సి సి రోడ్ విస్తరణ పనులకు మంగళ వారం కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే తో కలిసి శంఖుస్థాపన చేసిన స్థానిక వరంగల్ (పశ్చిమ) శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఇమ్మడి లోహిత రాజు, ఇంజనీరింగ్ అధికారులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



జనగామ వార్త



# విద్యార్థులు చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

## సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్

*జనగామ టౌన్, మే 20 ప్రభాతవార్త:*

జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ చైర్మన్, ప్రధాన న్యాయమూర్తి బి. ప్రతిమ ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ సి.విక్రమ్ జనగామలోని బాలా సదన్ చిల్డ్రన్స్ హోమ్ ఫర్ గర్ల్స్ సందర్శించారు. జాతీయ లీగల్ సర్వీస్ అథారిటీ వారు రూపొందించిన చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ ఫర్ చిల్డ్రన్స్ స్కీం 2024 ఎల్ ఎస్ యు సి చట్టముపై పిల్లలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పిం చారు. పిల్లలకు ఎప్పుడు జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ స్నేహభావంతో ఉంటుందనీ, మీకు ఆనందం వచ్చిన, కష్టం వచ్చినా ,బాధలు వచ్చినా ఫ్రెండ్స్ కు ఎలా చెప్పుకుంటారో జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కూడా ఒక ఫ్రెండ్ గా మీరు చెప్పుకోవచ్చు అని అన్నారు. అలాగే పిల్లల వసతులు ఎలా ఉన్నాయి. భోజనము, టిఫిను స్నాక్స్ గురించి అడిగి తెలుసు కున్నారు. బాలికలు ఎల్లప్పుడూ కష్టపడి చదవాలి, చదువుతో పాటు బాగా ఆటలు ఆడాలి ,ఆటల్లో రాణించినవారు చాలా గొప్ప వాళ్ళు అయ్యారు అని తెలిపారు. అలాగే పిల్లలకు స్కూల్ సెలవులలో మంచి విజ్ఞానాన్ని కలిగించే చిత్రాలను చూపించండి అని అన్నారు. పిల్లలు పాస్ ఉస్అయినా మెమోలను చూసి పిల్లలకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవధికారి సంస్థ కార్యదర్శి ,సీనియర్ సివిల్ జడ్జ్ సి విక్రమ్ తోపాటు బాలా సదన్ హోమ్ ఫర్ చిల్డ్రన్స్ సూపర్ ఇంటెండెంట్ పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు

*బచ్చన్నపేట, మే20 ప్రభాతవార్త:*

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విద్యాభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా మండలంలోని ఉపాధ్యాయులందరికీ వృత్యంతర శిక్షణ కార్యక్రమం మంగళవారం తెలంగాణ మోడల్ స్కూల్లో ప్రారంభమైంది. ఇది ఐదు రోజులపాటు కొనసాగుతుంది మండలంలోని ప్రాథమిక పాఠశాలల్లో పనిచేస్తున్న 90 మంది ఉపాధ్యాయులకు ఐదు రోజులపాటు శిక్షణ కొనసాగతుంది. మండల విద్యాధికారి వెంకట్ రెడ్డి ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ఉపాధ్యాయులు రోజువారీ తరగతి బోధనలు ఇక్కడ నేర్చుకున్న అంశాలను వినియోగించి ఉత్తమమైన విద్యను తరగతి గదిలో అందించాలని శిక్షణలో అనేక అంశాలను నేర్చుకుని తరగతి గదిలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పెంపొందించాలని కోరారు.

# ఎంఆర్పీకే విత్తనాలు, ఎరువులను విక్రయించాలి

## అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు

## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:*

జిల్లాలోని ఘనపూర్ స్టేషన్ నియోజకవర్గంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం , అలాగే తిరుమల ఫెర్టిలైజర్స్ దుకాణాలను అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా మంగళవారం సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా విత్తనాలు, ఎరువుల క్రయవిక్రయాలు, రైతుల కొనుగోలు వివరాల రిజిస్టర్లను తనిఖీ చేసి, రోజూవారీ విక్రయాల గురించి ఆరా తీశారు. రైతులకు కొనుగోళ్ల బిల్లులను ఖచ్చితంగా అందించాలన్నారు. అన్ని రికార్డులను ఎప్పటికప్పుడు సరైన విధంగా నిర్వహించాలని సూచించారు. అదే విధంగా వివిధ కంపెనీలకు చెందిన విత్తనాలను పరిశీలించి, నకిలీ విత్తనాలను అమ్మరాదని, రైతులకు గరిష్ట చిల్లర ధరకు (ఎమ్మార్పీ)నాణ్యమైన విత్తనాలను మాత్రమే విక్రయించాలని తెలిపారు. స్టాక్ నిల్వలను పరిశీలించి, యూరియా బస్తాలు, జీలుగు విత్తనాలు, ఇతర ఎరువుల వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. స్టాక్ నిల్వలకు సంబంధించి ధరల పట్టిక వివరాలను బోర్డుపై తప్పనిసరిగా ప్రదర్శించాలన్నారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట డీఏఓ రామారావు నాయక్, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఏఓ చంద్రన్ కుమార్, సిబ్బంది, పాల్గొన్నారు.



# 31 లోగా జల్ శక్తి అభియాన్ పోర్టల్ లో వివరాలను నమోదు చేయాలి

## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:*

జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా జల్ శక్తి అభియాన్ పై సంబంధిత అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అటవీ, వ్యవసాయ, ఉద్యాన, ఆర్‌డబ్ల్యూఎస్, భూగర్భ జల శాఖ, తదితర సంబంధిత శాఖల సమన్వయంతో జల సంరక్షణ, వర్షపు నీటి పెంపుదలకు ఊట చెరువులు, కందకాలు, చెక్ డ్యామ్ పనుల్లో భాగంగా చిన్న, సన్నకారు రైతుల పొలంలో పంట కుంటలు, ఊట కుంటల తవ్వకం, నదీ పరీవాహక ప్రాంతాల్లో చెక్ డ్యాం నిర్మాణం, రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్, సాంప్రదాయ నీటి వనరులు, చెరువుల పునరుద్ధరణలో చెరువుల పూడిక తీయడం, కాలువల పూడిక తీయడం, బోర్ వెల్స్, రింగ్ ట్రెంచ్ లు, రిచార్జ్ పిట్ ల నిర్మాణ పనులపై పూర్తి వివరాలను ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వకుండా జల్ శక్తి అభియాన్ పోర్టల్ లో సరైన విధంగా నమోదు చేయాలని సూచించారు. అలాగే ఆయా పనుల చిత్రాలను కూడా స్పష్టంగా ఈ నెల 31లోగా నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో జెడ్పీ సీఈవో మాధురి షా, డిప్యూటీ జెడ్పీ సీఈవో సరిత, డీఆర్డీఓ వసంత, డీఏఓ రామారావు నాయక్, డీఈఓ భోజన్న, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఇతర సంబంధిత అధికారులు, ఏడీఏలు, పాల్గొన్నారు.



# భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలి

## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా స్టేషన్

*ఘనపూర్ ,మే 20 ప్రభాతవార్త:*

జిల్లాలోని ఘనపూర్ నియోజకవర్గంలోని ఆర్డీఓ కార్యాలయంలో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక ఉప కలెక్టర్లు, నియోజకవర్గ మండలాల తహసీల్దార్ లతో మంగళవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించి, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రతి మాడ్యూల్ లో వచ్చిన వివిధ భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారానికి దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు సక్సెషన్, పెండింగ్ మ్యుటేషన్, మిస్సింగ్ నంబర్, భూ సేకరణ, కోర్టు కేసులు, డిజిటల్ సంతకం వంటి మాడ్యూల్ లలోని సమస్యల పరిష్కారం దిశగా క్షుణ్ణంగా చర్చించారు. అదే విధంగా ఈ భూ సమస్యల దరఖాస్తులన్నింటినీ క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించి, ఆయా భూ సమస్యల పరిష్కారంలో వేగం పెంచి, త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల్లో, అలాగే ప్రత్యేకంగా తహసీల్దార్ కార్యాలయానికి కలిపి ఇప్పటివరకు మొత్తం 1900 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రత్యేక ఉప కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గ మండలాల తహసీల్దార్ లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# వేసవి శిక్షణ శిబిరంలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు..

## జిసిడిఓ గౌసియా బేగం

*జనగామ రూరల్, మే 20 ప్రభాతవార్త:*

జిల్లాస్థాయి వేసవి వసతి శిక్షణ శిబిరం ను జనగామ మండలంచౌడారం లో 15 రోజుల ముగింపు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ జిసిడిఓ గౌసియా బేగం , 12 కేజీబీవీల ఎస్ఓలు, రిసోర్స్ పర్సన్లు విద్యార్థినులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థినిలు 15 రోజులలో నేర్చుకున్న నృత్యాలు, మార్షల్ ఆర్ట్స్, పిరమిడ్స్, స్కిట్స్ పాటలు ,ఒకేషనల్ ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ ప్రదర్శించారు . ఈ సందర్భంగా గౌసియా బేగం మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరాలు విద్యార్థినులలో దాగివున్న ప్రతిభ ,నైపుణ్యాలను మెరుగుపరచుకోవడానికి ఎంతో దోహదపడతాయి ఈ నైపుణ్యాలు నిత్యజీవితంలో వినియోగించుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించి ప్రతిభ చూపించిన విద్యార్థినులకు మరియు శిక్షణ పొందిన విద్యార్థు లకు అందరికీ బహుమతులు సర్టిఫికెట్స్ అందించారు. శిక్షణ అంశాలలో స్పోకెన్ ఇంగ్లీష్ స్పీడ్ మాథ్స్ ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ సింగింగ్ డాన్సింగ్ కంప్యూటర్ స్కిల్స్ గేమ్స్ అండ్ యోగ ఉన్నాయన్నారు. స్పోకెన్ ఇంగ్లీష్ ను సరిత కేజీబీవీ పాలకుర్తి గ్రేస్ కేజీబీవీ లింగాల ఘనపూర్ రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించగా విద్యార్థులు ఏమాత్రం భయపడకుండా ఇంగ్లీషులో మాట్లాడటానికి మెలకువలు నేర్పించారు. స్పీడ్ మాథ్స్ లో ఏ స్పందన కేజీబీవీ బచ్చన్నపేట ఎం శ్రీవాణి కేజీబీవీ నర్మెట్ట గారు మాథ్స్ ట్రిక్స్ వేదిక్ మాథ్స్ పజిల్స్, ఆక్టివిటీస్ తో నేర్పించడం జరిగింధని, ఇది వారి మాథ్స్ సామర్థ్యాలను మెరుగుపరచడానికి ఉపయోగపడ్డాయన్నారు. ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ లో విద్యార్థులు అందరూ కూడా యాక్టివ్ గా పాల్గొన్నారనీ తెలిపారు. కీ చైన్స్ బ్యాగ్స్ తయారు చేయడం నేర్చుకున్నారనీ. డ్రాయింగ్ అండ్ పెయింటింగ్ లో కూడా మెలకువలు నేర్చుకున్నట్లు తెలిపారు. అన్ని కేజీబీవీ ఒకేషనల్ టీచర్స్ రకరకాల అలంకార ఐటమ్స్ ని తయారు చేయడం నేర్పించారన్నారు. సింగింగ్ అండ్ డాన్సింగ్ ..:రజిని మమతలు విద్యార్థులకు దేశభక్తి గీతాలు సందర్భానుసార గీతాలు మోటివేషనల్ సాంగ్స్ నేర్పించారు. దేశభక్తి గీతాలు , జానపద నృత్యాలు నేర్పించారు. కంప్యూటర్ స్కిల్స్..: కంప్యూటర్ ఇన్స్పెక్టర్లు విద్యార్థులకు కంప్యూటర్స్ గురించి బేసిక్స్ న థియరి ప్రాక్టికల్స్ గా చేపించారు. ఇందులో ఎమ్మెస్ వర్డ్ ఎక్సెల్ పవర్ పాయింట్ డాక్యుమెంట్ ప్రిపరేషన్ నేర్పించారు. గేమ్స్ అండ్ యోగ పి ఈ టి ఎండి హాలీమున్నీసి 15 రోజులు క్యాంపు లోనే ఉండి విద్యార్థులతో స్నేహపూర్వక వాతావరణంలో ఉదయం యోగాసనాలు, సూర్య నమస్కారాలు, సాయంత్రం గేమ్స్ ఫిజికల్ యాక్టివిటీస్ లో శిక్షణ ఇచ్చారు. నేర్చుకున్న అంశాలు ఉపయోగకరంగా ఉన్నాయి: షైనీ (కేజీబీవీ నర్మెట్ట)సమ్మర్ క్యాంపులో నేను స్పోకెన్ ఇంగ్లీష్, స్పీడ్ మాథ్స్ , కంప్యూటర్ స్కిల్స్ నేర్చుకున్నాను ఇక్కడ నేర్చుకున్న అంశాలు మాకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయి ఒకేషనల్ కూడా చాలా ఆహ్లాదంగా నేర్చుకున్నాను. ఇంతకుముందు చాలా భయపడే దాన్ని ఇప్పుడు చాలా యాక్టివిటీస్ లో నేను పాల్గొన్నాను.



మెలకువలు నేర్చుకున్నాను..:కీర్తన ( కేజీబీవీ జనగాం)యోగ, మార్షల్ ఆర్ట్స్ లో మెలకువలు నేర్చుకున్నాను. మా మేడం బాగా ప్రాక్టీస్ చేయించారు. ఒకేషనల్ ఆర్ట్స్ లో కీ చైన్స్ హెయిర్ థింగ్స్ గాజులు, పేపర్ ఫ్లవర్స్ ప్రిపేర్ చేయడం నేర్చుకున్నాను.



# బ్లాక్ మార్కెట్లో విత్తనాలు అమ్ముతున్న వ్యాపారులపై చట్టపరమైన చర్యలు

నర్సంపేట, మే 20, ప్రభాతవార్త

తెలంగాణ రైతు కూలీ సంఘం వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో మంగళవారం నర్సంపేట ఆర్డీఓకి కల్తీ విత్తనాలను అరికట్టాలని, బ్లాక్ మార్కెట్లో విత్తనాలు అమ్ముతున్న వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు కూలీ సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి ఈర్ల పైడి మాట్లాడుతూ ఈ సంవత్సరం వ్యవసాయ సీజన్ ప్రారంభం కాబోతున్నది రైతులు తమ పంట భూములను సదును చేసి విత్తలను విత్తుటకు సిద్ధంగా ఉన్నారన్నారు. కానీ వ్యవసాయ సీజన్ ప్రారంభంలోనే ప్రతి సంవత్సరం విత్తన వ్యాపారులు కల్తీ చేసి రైతులను నిలువునా



ముంచుతున్నారన్నారు. దానికి తోడు ఏ విత్తనములు అయితే మంచి దిగుబడిని ఇస్తుందో ఆ విత్తనాల ప్యాకెట్లను బ్లాక్ మార్కెట్కు తరలించి, కృత్రిమ కొరతను సృష్టించి, బ్లాక్లో విత్తనాలను అమ్ముతూ రైతులను నిలువు దోపిడి చేయడం జరుగుతుందన్నారు. ప్రధానంగా వరంగల్ జిల్లాలో వరంగల్ పట్టణం మరియు నర్సంపేట కేంద్రంగా చేసుకొని ఈ దళారీ వ్యాపారులు తమ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నార న్నారు. దీనికి వ్యవసాయ అధికారులు కూడా సరైన పర్యవేక్షణ కొనసాగించడం లేదన్నారు. కావున తము వెంటనే స్పందించి కల్తీ విత్తనాలు అరికట్టాలని, బ్లాక్లో అమ్మే విత్తన వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు కూలీ సంఘం వరంగల్ జిల్లా కార్యవర్గం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు బోర్ర ఆనంద్, తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు భూమా అశోక్, ఈరెల్లి రామచందర్, బర్ల గౌరయ్య, శివరాత్రి కుమారస్వామి, ఎలకంటి కుమారస్వామి, కడారి సురేష్ తదితరులు పాల్గొన్నారు.




## కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడులను రద్దు చేయాలి

నర్సంపేట, మే 20, ప్రభాతవార్త



కేంద్రంలోని బిజెపి మోదీ సర్కార్ అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడులను రద్దు చేయాలని మంగళవారం జరగాల్సిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జులై 9వ తేదీన వాయిదా పడినందున మంగళవారం అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నర్సంపేటలోని అంబేద్కర్ సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్టియు న్యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మోడెమ్ మల్లేశం, తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఈర్ల పైడి, జిల్లా నాయకులు ఈరెల్లి రామచందర్, శివరాత్రి కుమారస్వామి, బర్ల గౌరయ్య, ఎలకంటి కుమారస్వామి, ఏఐఎఫ్టియు న్యూ నర్సంపేట పట్టణ నాయకులు మంద మల్లయ్య, బొల్లిన రమేష్, సిఐటియు నాయకులు హనుమకొండ శ్రీధర్, బిఆర్టియు రాష్ట్ర జిల్లా నాయకులు గోనె యువరాజు, కొల్లూరి లక్ష్మీనారాయణ, ఐఎఫ్టియు నాయకులు ఎలకంటి రాజేందర్, కుమార్, ఏఐటియూసి నాయకులు గుంపెల్లి మునీశ్వర్, అక్కపెల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గురిజాలలో అలువాల జి.కె ఫౌండేషన్ అవార్డ్ల బహుకరణ

నర్సంపేట, మే 20, ప్రభాతవార్త




గురిజాలలో అలువాల జి.కె ఫౌండేషన్ అవార్డ్ల బహుకరణోత్సవం జరిగింది. మంగళవారం జెడ్పిహెచ్ఎస్ గురిజాల పాఠశాల ఆవరణంలో ప్రధానోపాధ్యాయురాలు పి.అర్పిత అధ్యక్షతన అలువాల జి.కె.ఫౌండేషన్ అవార్డుల బహుకరణోత్సవం జరిగింది. ప్రతి సంవత్సరం గురిజాల గ్రామంలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను ప్రోత్సహించి వారి విద్యాభివృద్ధి కోసం ఈ అవార్డులను ఏర్పాటు చేయడం బహుకరించడం అభినందనీయమని హెచ్ఎం పి.అర్పిత అన్నారు. అలువాల కుటుంబానికి అభినందనలు తెలియజేశారు. గ్రామంలో 529 మార్కులు సాధించి ప్రథములుగా నిలిచిన బండారి స్వప్నకు రూ.7వేలు నగదు బహుమతి, 526 మార్కులు సాధించిన పెద్దారపు జ్యోతికి రూ.5వేలు నగదు బహుమతి, 522 మార్కులు సాధించిన గజ్జెల తేజకు రూ.3వేలు నగదు బహుమతిని అలువాల వారి కుటుంబ పెద్దలు అలువాల లక్ష్మీ, నర్సయ్య అందించారు. ఇట్టి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అవార్డులు జెడ్పిహెచ్ గురిజాల విద్యార్థినిలు అందుకోవడం గర్వంగా ఉందని హెచ్ఎం అర్పిత అన్నారు. గురిజాల ప్రభుత్వ పాఠశాలలో నాణ్యతతో కూడిన ప్రమాణిక విద్యను అందిస్తున్నమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ విద్యాభివృద్ధి కమిటీ పెద్దలు గ్రామ ప్రముఖులు జి.సాంబయ్య, అలువాల భాగ్యలక్ష్మీ, అలువాల వీరేందర్, అలువాల శ్రీలత, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మనస్థాపానికి గురైన వ్యక్తి ఆత్మహత్య

నెక్కొండ, మే 20, ప్రభాతవార్త



మనస్థాపానికి గురైన ఓ వ్యక్తి గడ్డిమందు తాగి మృతిచెందిన సంఘటన మండలంలోని పిట్టకాలబో డుతండ గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పిట్టకాలబోడుతండాకు చెందిన బానోతు రంజిత్ హైదరాబాద్లో నివాసం ఉండేవాడని గత ఆరు నెలల క్రితం భార్య ఉరివేసుకొని మృతిచెందగా అతనిపై కేసు నమోదై జైలుకుపోయి వచ్చిన తర్వాత గ్రామానికి వచ్చిన రంజిత్ మానసికంగా ఇబ్బంది పడుతూ మద్యానికి బానిసై ఉండేవాడని ఈ క్రమంలోనే ఈ నెల 18వ తేది మధ్యాహ్నం సమయంలో గడ్డిమందు తాగి పడి ఉండగా ఎంజీఎంకు తరలించడంతో సోమవారం రాత్రి 9గంటల సమయంలో చికిత్స పొందుతూ మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు పేర్కొన్నారు. మృతుని అన్న బానోతు రవి ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు.

## సభ్యులు సంఘం నియమ నిబంధనలకు కట్టుబడి ఉండాలి

నర్సంపేట, మ ఏ 20, ప్రభాతవార్త



సంఘంలో ఉన్న సభ్యులు నియమ నిబంధనలకు కట్టుబడి సంఘం అభివృద్ధికి కృషి చేయాలని రెడ్డి పరపతి సంక్షేమ సంఘం, రెడ్డి కుల రాష్ట్ర అధ్యక్షులు గోపు జైపాల్రెడ్డి అన్నారు. మంగళవారం 33వ వార్షిక సర్వసభ్య సమావేశం కందిగోపాల్రెడ్డి, ఎర్ర యాకుబ్రెడ్డిల అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గోపు జైపాల్రెడ్డి మాట్లాడుతూ సంఘంలోని సభ్యులు పొదుపులు, అప్పులు సకాలంలో తీసుకొని సంఘ నిబంధనలకు కట్టుబడి ఉండాలన్నారు. రెడ్డికులస్తులు సొంత అభివృద్ధితో పాటు సమాజ సేవలో నిస్వార్థంగా ముందుండి పేద కుటుంబాలకు విద్యార్థులకు ఉన్నత సేవలో ఉన్నవారిని అభినందించాలన్నారు. ప్రతి రెడ్డి పేద రైతు కుటుంబానికి సంఘం నుండి వ్యవసాయ పనిముట్లు బహూకరించే విధంగా చూడాలన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటిని ఎన్నుకున్నారు. సంక్షేమ సంఘం అధ్యక్షులుగా కందిగోపాల్రెడ్డి, పరపతి సంఘం అధ్యక్షులుగా ఎర్ర యాకుబ్రెడ్డి, సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులుగా తొగరు మల్లారెడ్డి, పరపతి సంఘం ఉపాధ్యక్షులుగా కట్కూరి జైపాల్రెడ్డి, సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శిగా బొద్దిరెడ్డి నర్సింహారెడ్డి, పరపతి సంఘం ప్రధాన కార్యదర్శిగా బొమ్మనపల్లి కేశవరెడ్డి, సహాయ కార్యదర్శిగా రేమిడి శ్రీనివాస్రెడ్డి, మోతె సంపత్రెడ్డి, కోశాధికారి మల్లాడి రవీందర్రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా వల్లె శ్రీనివాస్రెడ్డి, గాయపు మాధవరెడ్డి, బుర్ర మోహన్రెడ్డి, మోతె జైపాల్రెడ్డి, గోగుల ప్రతాప్రెడ్డి, గురిజాల తిరుపతిరెడ్డి, రాయిడి కర్ణాకర్రెడ్డి, బత్తుల శ్రీనివాస్రెడ్డి, కార్యాలయం మేనేజర్గా గందం తిరుపతిరెడ్డిలను ఎన్నుకున్నారు.

## కుల బహిష్కరణ చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

నెక్కొండ, మే 20, ప్రభాతవార్త



కుల బహిష్కరణకు పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని నెక్కొండ సిఐ శ్రీనివాస్, ఎస్ఐ మహేందర్రెడ్డిలు అన్నారు. మండలంలోని నాగారం గ్రామంలో కుల బహిష్కరణ వివాదమై వచ్చిన విషయంపై నెక్కొండ తహసీల్దార్ రాజ్కుమార్ ఆధ్వర్యంలో గ్రామంలోని రైతు వేదికలో సమావేశమై గ్రామ పెద్దలు, ప్రజల సమక్షంలో వారు మాట్లాడుతూ కుల బహిష్కరణ అనేది చట్టరీత్యా నేరమని, ఇది ఒక సాంఘీక దురాచారమని, అనాగరిక వ్యవస్థలో ఒక భాగమని ఇట్టి విషయంలో ఎలాంటి వివాదాలు చోటుచేసుకోవద్దని ఎవరైనా ఇట్టి చర్యలు పాల్పడితే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

## బెస్ట్ అవైలబుల్ నోటిఫికేషన్ విడుదల చేయాలి

నర్సంపేట, మే 20, ప్రభాతవార్త



బెస్ట్ అవైలబుల్ నోటిఫికేషన్ విడుదల చేయాలని ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ అన్నారు. మంగళవారం నర్సంపేట ఎస్సీ కళాశాల హాస్టల్ ఆవరణంలో ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మరియు జిల్లా వ్యాప్తంగా 2025,2027, విద్యా సంవత్సరాని కోసం ప్రైవేట్ కార్పొరేట్ స్కూళ్లలో, షెడ్యూల్ క్యాస్ట్, గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బెస్ట్ అవైలబుల్ స్కీమ్ ద్వారా షెడ్యూల్ కులాల, గిరిజన ఒకటవ తరగతి, ఐదో తరగతి విద్యార్థుల కోసం నోటిఫికేషన్ విడుదల చేసి అర్హులైన విద్యార్థులను లక్కీ డ్రా ఎంపి చేస్తారన్నారు. కానీ విద్యా సంవత్సరం ముగుస్తున్న తరుణంలో నేటి వరకు బెస్ట్ అవైలబుల్ స్కీం నోటిఫికేషన్ విడుదల చేయకపోవడం అర్హులైన ఎస్సీ ఎస్టీ విద్యార్థులు అందోళన చెందుతున్నారన్నారు. కావున అధికారులు తక్షణమే స్పందించి బెస్ట్ అవైలబుల్ స్కీం నోటిఫికేషన్ విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాల్సిందిగా అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వినయ్, భాస్కర్, సతీష్ కుమార్, అరవింద తదితరులు పాల్గొన్నారు.

## వాహనం ఢీ ఒకరి మృతి

చెన్నారావుపేట, మే 20, ప్రభాతవార్త

వాహనం ఢీకొనడంతో ఓ వ్యక్తి మృతిచెందిన విషాదకర సంఘటన మండల కేంద్రం చెన్నారావుపేటలో మంగళవారం నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన మర్రి రాములు(60) అనే వ్యక్తి రోజుమాదిరిగా ఉదయమే పాలుపోసి ప్రధాన కూడలి ఉప్పరపల్లి మూలవద్ద ఉన్నాడన్నారు. ఇదే క్రమంలో నెక్కొండ వైపు వెళుతున్న టాటాఏసీ వాహనం వేగంగా వచ్చి ఢీకొట్టిందన్నారు. ఈ ప్రమాదంలో రాములు అక్కడికక్కడే మృతిచెందాడన్నారు. మృతునికి భార్య, కుమారుడు కుమార్తె ఉన్నారన్నారు. కాగా ఉదయమే వ్యక్తి చనిపోవడంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. కాగా మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**హనుమాన్ దీక్ష కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**

*గణపురం మే 20 (ప్రభాతవార్త)*

ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం గణపురం మండల కేంద్రంలోని గణపసముద్రం చెరువు కట్టపై కొలువైన శ్రీ దక్షిణముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు బోనాల రాజమౌళి ఉమాదేవి దంపతుల ఆధ్వర్యంలో గత నాలుగేళ్లుగా హనుమాన్ స్వాములకు బిక్ష ఏర్పాటు చేస్తున్నారు. కాగా, ఈరోజు ఏర్పాటు చేసిన బిక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భిక్షా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు భక్తి భావాన్ని పెంపొందించుకోవడం ద్వారా మానవ విలువలు పెరుగుతాయన్నారు. దీక్ష చేపట్టడం ద్వారా మానసిక రుగ్మతలు తొలగడంతో పాటు ఎదుటివారికి మేలు చేయాలనే మనస్తత్వం అలవాటు అవుతుందన్నారు. నియోజకవర్గ ప్రజలపై ఆంజనేయస్వామి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. గత నాలుగేళ్లుగా రాజమౌళి దంపతులు ఇలాంటి కార్యక్రమాలు పూజా కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు వేద పండితులు శ్రీమాన్ గోవర్ధన వేణుగోపాలాచార్యులు తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ అప్పగింత

*చిట్యాల, మే 20 (ప్రభాతవార్త):*



మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన అచ్చే భాస్కర్ తన ఒప్పో కంపెనీకి చెందిన మొబైల్ ఫోన్ ను గత ఎనిమిది నెలల క్రితం పోగొట్టు కున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కానిస్టేబుల్ లాల్ సింగ్ సిఈఆర్ పోర్టర్ ద్వారా అదిలాబాద్ జిల్లాలో కనుగొన్నారు. ఈ మేరకు ఏఎస్ఐ సమ్మిరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ సురేందర్ చేతుల మీదుగా బాధితుడికి అందజేశారు. పోలీస్ సేవల పట్ల బాధితుడు కృతజ్ఞతలు తెలిపారు.

## వడదెబ్బతో ఒకరి మృతి

*గణపురం మే 20 (ప్రభాతవార్త)*



గణపురం మండల కేంద్రానికి చెందిన భామండ్లపల్లి కుమారస్వామి (40) మంగళవారం వడదెబ్బతో మృతి చెందాడు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్న కుమారస్వామి సోమవారం మధ్యాహ్నం సమయంలో బయట పనికి వెళ్లి వచ్చి అలసటకు గురయ్యాడు. ఇంట్లో ఎవరికీ చెప్పకుండా నిద్రకు ఉపక్రమించాడు. మంగళవారం ఉదయం అతడిని లేపే ప్రయత్నం చేయగా కుమారస్వామి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.

## ఉరి వేసుకొని సింగరేణి కార్మికుని ఆత్మ హత్య

*గణపురం మే 20 (ప్రభాతవార్త)*



కేటీకే వన్ గనిలో ట్రామర్ గా పనిచేస్తున్న సింగరేణి కార్మికుడు గాందె సిద్దార్థ్ ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డట్లు గణపురం ఎస్ఐ రేఖ అశోక్ తెలిపారు. చెల్పూరు శివారు రామప్ప కాలనీలో భార్య పిల్లలతో నివాసం ఉంటున్న సిద్ధార్థ సోమ వారం రాత్రి ఆర్థిక ఇబ్బందులతో జీవితం పై విరక్తి చెంది ఇంట్లోనే సీలింగ్ ఫ్యాన్ కి చున్నీతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డట్లు తెలిపారు. సిద్ధార్థ్ మృతదేహానికి పంచనామా నిర్వహించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రేఖ అశోక్ తెలిపారు మృతుడికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు.

## మహిళాలపై దాడి ఘటన పై పోలీసుల విచారణ

**దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు**

*గణపురం మే 20 (ప్రభాతవార్త)*

మండలంలోని బుర్ర కాయలగూడెం ఐకెపి కొనుగోలు కేంద్రం వద్ద సోమవారం జరిగిన దాడి ఘటనపై గణపురం ఎస్ఐ రేఖ అశోక్ ఆధ్వర్యంలో మంగళవారం విచారణ చేపట్టారు. దాడి జరిగిన సమయంలో కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న మహిళలు, రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గొడవ జరిగిన తీరుపై ఆరా తీశారుసోమవారం జరిగిన దాడి సంఘటనపై బాధితుల నుండి ఫిర్యాదు తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఈ సందర్భంగా తెలిపారు. అదేవిధంగా మహిళా సమాఖ్య ఏపీఎం ఇమామ్, సిసి బాబాలను పిలిపించి కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి సమస్య తలెత్తకుండా చూడాలని ఎస్ఐ సూచించారు.



## అకారణంగా దాడికి పాల్పడ్డ సాగర్ పై రౌడీషీట్ ఓపెన్ చేయాలి

**బిజెపి జిల్లా అధ్యక్షుడు నిషిధర్ రెడ్డి!!**

**మహిళా సంఘాల సభ్యులను కలిసిన బిజెపి నేతలు**

*గణపురం మే 20 (ప్రభాతవార్త)*

ఐకెపి కొనుగోలు కేంద్రం నిర్వహిస్తున్న మహిళలపై బుర్రకాయల గూడెం మాజీ ఎంపీటీసీ కాల్వా సాగర్. దాడి చేసి గాయపరిచిన సంఘటనలో నిందితుల్ని కఠినంగా!! శిక్షించాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు ఏడునూతుల నిషిధర్ రెడ్డి. మండల పార్టీ అధ్యక్షుడు ఊర నవీన్ రావు లు డిమాండ్ చేశారు. మంగళవారం బుర్రకాయల గూడెం గ్రామంలోని కొనుగోలు కేంద్రం నిర్వహిస్తున్న మహిళలను వారు పరామర్శించి దాడి జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవనజ్యోతి ఐకెపి కొనుగోలు కేంద్రం నిర్వహిస్తున్న మహిళల కు ప్రభుత్వం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసిందని. వాళ్ల సెంటర్ లో ధాన్యం కాంటాలు పెడుతున్న క్రమంలో మాజీ ఎంపీటీసీ సాగర్ కుటుంబ సభ్యులు మహిళలపై దాడి చేసి తీవ్రంగా గాయపరచారన్నారు. ఈ దాడిలో ఆకుల రేణుక అనే మహిళకు తీవ్ర గాయాలు కాగా ఆమెను వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారన్నారు. మరో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయన్నారు. కొనుగోలు కేంద్రం నిర్వహిస్తున్న మహిళల పట్ల అసభ్యకరంగా మాట్లాడుతూ నాన దుర్భాష లాడారని పేర్కొన్నారు. అధికార పార్టీ అండ దండలు చూసుకొని ఎంపిటిసి కుటుంబం బరితెగించి దాడులకు దిగుతుందన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాజీ ఎంపిటిసి సాగర్ ను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. గుండా గిరి చేస్తున్న సాగర్ పై రౌడీ షీట్ ఓపెన్ చేయాలన్నారు. దాడి చేసిన వారందరిని కఠినంగా శిక్షించాలని మరోసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారుగత రెండు మూడు రోజులుగా గొడవలు జరుగుతున్నప్పటికీ జిల్లా అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరమన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మహిళలకు న్యాయం చేయాలన్నారు. కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు బిజెపి పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర నాయకులు మంద మహేష్. మండల నాయకులు సోమ దామోదర్. మాదాసు మొగిలి. ప్రవీణ్. కొనుగోలు సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.



## శ్రీరామ నామ స్మరణతో మారు మోగిన చిట్యాల

**ఘనంగా నగర సంకీర్తన యాత్ర**

*చిట్యాల, మే 20 (ప్రభాతవార్త):*



రామనామ స్మరణతో మండల కేంద్రం మా రు మోగింది. హనుమాన్ స్వామి భక్తులు శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం నుండి మొదలుకొని, చింతలపల్లి, చిట్యాల, రాంనగర్ కాలనీ మీదుగా యాత్ర నిర్వహించారు. ఉదయం 4:30 గంటలకు ప్రారంభమైన శోభాయాత్రకు అడుగడుగునా మహిళలు మంగళ హారతులు ఇచ్చి శ్రీ ప్రసన్నాంజనేయ స్వామికి పూజలు చేశారు. శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి అనుగ్రహం లభించాలని మనసారా వేడుకున్నా రు. హనుమాన్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నగర సంకీర్తన యాత్రను జయప్రదం చేశారు.

## వృత్యంతర శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

**ఎంఈఓ కోడెపాక రఘుపతి**

*చిట్యాల, మే 20 (ప్రభాతవార్త):*



ఉపాధ్యాయ వృత్తి సమాజంలో అతి గొప్ప వృత్తి అని, తరగతి గది నుండి విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే మహోన్నత వ్యక్తి ఉపాధ్యాయుడు అని ఎంఈఓ కోడెపాక రఘుపతి స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వృత్యంతర శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యను బలోపేతం చేసేందుకు శిక్షణ తరగతులను ప్రారంభించినట్లు కోర్స్ డైరెక్టర్, ఎంఈఓ రఘుపతి తెలిపారు. ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులకు, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు 20 నుండి 24 వరకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. వృత్తి, బోధన నైపుణ్యం మెరుగుపరుచుకుని, విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. విద్యార్థులను తరగతి గది నుండి భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే కర్తవ్యం ప్రతి ఉపాధ్యాయుడికి ఉండాలని సూచించారు. ప్రతి ఉపాధ్యాయుడు సకాలంలో హాజరై శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిక్షణ కార్యక్రమంలో డి ఆర్ పి కుసునపు కిరణ్ కుమార్, మండల రిసోర్స్ పర్సన్స్ సదానంద ం, నాగరాజు, చక్రపాణి, మహేందర్, అనిల్ కుమార్, శ్రీనివాస్, హరి ప్రసాద్, వీరస్వామి, ఎమ్మార్సీ సిబ్బంది హరీష్, నరేష్, సి ఆర్ పి తిరుపతి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లపై ప్రత్యేక కంట్రోల్ రూం ఏర్పాటు

మహబూబాబాద్ టౌన్,ప్రభాతవార్త: జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు, రవాణా, కేంద్రాల నిర్వహణ సంబంధిత అంశాలపై రైతుల సౌకర్యార్థం కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్ రూం ఏర్పాటు చేసి టోల్ ఫ్రీ నెంబర్ 7995050789 ను జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆదేశాల మేరకు కేటాయించడం జరిగిందని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్‌కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణిలు తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ షిఫ్టుల వారిగా



సిబ్బంది కంట్రోల్‌రూంలో ఉంటారని రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడినా ఈ నెంబర్‌ను సంప్రదించాలన్నారు. సమస్యలు వచ్చిన వెంటనే స్పందించి సంబంధిత కేంద్రాల నిర్వాహకులకు తగు ఆదేశాలు జారీ చేస్తూ ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## మహబూబాబాద్ వార్త

## రాష్ట్ర వాల్ట అథారిటీ సమావేశానికి హాజరైన దైద వెంకన్న

మహబూబాబాద్ అగ్రికల్చర్,మే20,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రం భూమి, చెట్ల చట్టం వాల్ట అథారిటీ సమావేశం మంగళవారం హైద్రాబాద్‌లోని సచివాలయంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి మహబూబాబాద్ నుండి ప్రకృతి ప్రేమికుడు దైద వెంకన్నకు అవకాశం దక్కింది. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు. ఈ మేరకు మంత్రి సీతక్కను కలిసిన దైద వెంకన్న ఆక్సిజన్ ఇచ్చే మొక్కను అందజేశారు.

## టీబి రహిత సమాజంకై కృషిచేయాలి

### -డాక్టర్ గుగులోతు రవి

మరిపెడ,మే20,ప్రభాతవార్త:



టీబి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలని మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి అన్నారు. మంగళవారం మున్సిపాలిటి కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో 64మందికి తెమడ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవిరాథోడ్, టీబి ప్రోగ్రాం అధికారి ఆదేశాల మేరకు టీబి పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. చర్మ పరీక్షలతోనే టీబి నిర్ధారణ సులభతరం అన్నారు. టీబి ఎలిమినేషన్‌లో భాగంగా 100రోజుల టీబి క్యాంపెనింగ్ కార్యక్రమం మే 19నుండి అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల్లో, సబ్‌సెంటర్లలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని టీబి వ్యాధిగ్రస్తులు సద్వి నియోగం చేసుకోవాలన్నారు. వైద్య సిబ్బంది సుదర్శన్, ఆచార్యులు, అనిత, వీరయ్య, ఫిరోజ్, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై దాడులు

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:



మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్, ఎస్‌టిఎఫ్ హైద్రాబాద్ టీంలు సంయుక్తంగా మంగళవారం మండలంలోని వీరారంతండా, అడ్డాస్‌కుంట తండా, సీతలతండా, వేంనూరు గ్రామాల్లో దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ సిఐ చిరంజీవి తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం బీదర్ నుండి మహబూబాబాద్‌కు నల్లబెల్లం రవాణా చేస్తున్న భూక్య వీరన్న, తేజావత్ ప్రవీణ్, గుగులోతు నరేష్‌లతో పాటు వీరారం తండాలో నాటుసారాయి తయారుచేస్తున్న భూక్య సరోజ, జాటోతు సరోజలను అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. నిందితుల నుండి లభించిన తవేరా వాహనం, 1600కేజిల నల్లబెల్లం, 15లీటర్ల సారాయి, 50కిలోల పటికను సీజ్ చేశారు. ఎస్సై అశోక్ కుమార్, ఎస్‌టిఎఫ్ ఎస్సై బాలరాజు, హెడ్‌కానిస్టేబుల్ విజయకృష్ణ, కానిస్టేబుళ్లు రాజు, శ్రీనివాస్, రవి, వెంకటనర్సయ్య, భవానిలు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

మరిపెడ,మే20,ప్రభాతవార్త:



కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను కార్మికులు సంఘటితంగా ఎదుర్కొని తిప్పికొట్టాలని బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య పిలుపునిచ్చారు. మంగళవారం మరిపెడ తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి డిప్యూటి తహశీల్దారుకు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన 78సంవత్సరాల తర్వాత కూడా రాజ్యాంగం కల్పించిన హక్కులు అమలు జరుగకుండా పాలకులు అడ్డుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గం పోరాడి సాదించుకున్న చట్టాలను అమలు చేయకుండా వాటిని రద్దు పరుస్తూ వాటి స్థానంలో నాలుగు లేబర్‌కోడ్‌లను తీసుకరావడం దురదృష్టకరం అన్నారు. కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన ఈ చర్యలను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి.రాజయ్య, మధుసూదన్, వెంకన్న, బిక్షం, రామ్మూర్తి, వెంకన్న, బాసు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

### -ఎంఈవో గాదె అనితాదేవి

మరిపెడ,మే20,ప్రభాతవార్త:



ఉపాద్యాయ శిక్షణ తరగతులను ప్రభుత్వ ఉపాద్యాయులు సద్వినియోగం చేసుకోవాలని మరిపెడ మండల విద్యాశాఖ అధికారి అనితాదేవి అన్నారు. మంగళవారం శిక్షణా తరగతులను ప్రారంభించి ఆమె మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు ఈ నెల 20 నుండి 24వరకు శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎస్.జి.టి ఉపాధ్యాయులకు శిక్షణ ఉంటుందన్నారు. తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ యాప్ ద్వారా ఉపాధ్యాయుల హాజరు, ఇన్‌టైం, అవుట్‌టైం మార్క్ చేయడం, ఫ్రీ టెస్ట్ పోస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, ఆర్.పిలు మహేష్, యాదగిరి, లింగయ్య, వెంకన్న, సిఆర్‌పిలు జానకి రాములు, సత్య శ్రీనివాస్, రమేష్, సృజన, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

### -సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు

మహబూబాబాద్ టౌన్,మే20,ప్రభాతవార్త: మహబూబాబాద్ మున్సిపల్ కార్మికులకు నాలుగు నెలలుగా వేతనాలు రావట్లేదని వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు డిమాండ్ చేశారు. మంగళవారం సిఐటియు అనుబంధ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ మేనేజర్ ఎం.శ్రీధర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటిలో పనిచేసే కార్మికులకు నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించకపోతే వారు ఏ విధంగా వెల్లదీస్తారని ప్రశ్నించారు. అధికారులు నిర్లక్ష్యం వీడి తక్షణం వేతనాలు చెల్లించాలన్నారు. మున్సిపల్ కార్మికుల పట్ల ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని ప్రతి నెల ఐదవ తారీఖు లోపు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 26లోపు వేతనాలు చెల్లించని యెడల 27నుండి పనులను నిలిపివేస్తామని అన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, పట్టణ కన్వీనర్ కుమ్మరికుంట్ల నాగన్న, సమ్మెట రాజమౌళి, తోట శ్రీనివాస్, కాంపెల్లి శ్రీనివాస్, ఎర్ర శ్రీను, విజయ్, పుష్పరాజ్, చిరంజీవి, ఆవుల వీరన్న, సుజాత, లక్ష్మి, ఎల్లయ్య, వెంకన్న, అమృత, పద్మ తదితరులు పాల్గొన్నారు.




## విప్లవాత్మక ఆలోచనలకు పితామహుడు బిపిన్ చంద్రపాల్

మహబూబాబాద్ టౌన్,మే20,ప్రభాతవార్త: విప్లవాత్మక ఆలోచనలకు పితామహుడు బిపిన్ చంద్రపాల్ అని నేతాజి సేవాసమితి వ్యవస్థాపకుడు డాక్టర్ కందుల నాగరాజు కొనియాడారు. మంగళవారం బిపిన్ చంద్రపాల్ 93వ వర్ధంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో వందేమాతరం పత్రికను స్థాపించి జాతీయవాదాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లిన మహనీయుడు బిపిన్ చంద్రపాల్ అని అన్నారు. బెంగాలన విభజనను వ్యతిరేకించి స్వదేశీ వస్తువుల వినియోగం, విదేశీ వస్తువులు బహిష్కరణ, జాతీయ విద్య, వితంతు వివాహాలు వంటి అంశాలను ప్రోత్సహించారన్నారు. పూర్ణ స్వరాజ్, స్వదేశి, బాయ్‌కాట్ వంటి భావాలను ప్రచారం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, సామ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లి పనుల్లో బిజీ బిజీ

### -వడదెబ్బతో వధువు తండ్రి మృతి

బయ్యారం,మే20,ప్రభాతవార్త:



బయ్యారం మండలంలోని గంధంపల్లి, కొత్తపేట పంచాయతీ పరిధిలో ఇంట్లో పెళ్లి చేసి పనుల నిమిత్తం ఎండలో బిజీబిజీగా తిరుగడం వలన ఎండదెబ్బ తగిలి మంగళవారం జంగిలి సతీష్(45)మృతిచెందాడు. స్థానికుల కథనం ప్రకారం జంగిలి సతీష్ ఈ నెల 18న తన చిన్నకూతురు వివాహాన్ని జరిపించారు. తర్వాత రోజు నుండి అనారోగ్యానికి గురి కావడంతో కుటుంబ సభ్యులు మహబూబాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం మృత్యువాత పడినట్లు తెలిపారు. దీంతో నవ వధువు కుంటుంబంలో విషాదచాయలు అలుముకున్నాయి. మృతునికి భార్య, ఇద్దరు కూతుర్లు ఉన్నారు.

# మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ జన్మదిన వేడుక

నెల్లికుదురు,మే 20, ప్రభాతవార్త

మానుకోట మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ జన్మదిన వేడుకను మంగళవారం మండలంలోని పార్వతమ్మగూడెం శివారు ఎంకెఆర్ గార్డెన్‌లో నిర్వహించిన జన్మదిన వేడుకకు మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ సతీమణి డా.సీతామహాలక్ష్మి హాజరుకాగ బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని అయా గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రతినిధుల మధ్య జన్మదిన కేక్‌ను కట్‌చేసి జన్మధిన వేడుకను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మాట్లాడుతూ...మండల పార్టీ ఆధ్వర్యంలో ఇంతఘనంగా నా జన్మధిన వేడుకను నిర్వహిస్తున్నందుకు మండల నాయకత్వాన్ని, జన్మధిన వేడుకను ఇలా నిర్వహించిడానికి దీని



వెనుక ఎంతో కృషిచేసిన నా సతీమణి డా.సీతామహాలక్ష్మి కృషిని అభినందిస్తున్నామన్నారు .నాపై మండల ప్రజల,నాయకులు,కార్యకర్తల అభిమానం ఎల్లవేళల ఇలాగే కొనసాగాలన్నారు.పార్టీలో అందరం సమిష్టిగా కష్టించి మండలంలో పార్టీని బలోపేతం చేయడానికి కృషిచేద్దామని,వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని ఎవ్వరు అధైర్య పడొద్దని కష్టం వచ్చినా,బాధ వచ్చినా అన్నింటిని మీకు అండగా నేను ఉన్నానని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెన్నాకుల శ్రీనివాస్,ఉపాధ్యక్షులు పులి రామచంద్రు, బోజ్యానాయక్, మాజీ జడ్పిటీసి మేకపోతుల శ్రీనివాస్‌రెడ్డి, కాసం వెంకటేశ్వర్‌రెడ్డి,బత్తిని అనీల్‌గౌడ్,చిర్ర యాకాంతంగౌడ్, ఎండి రహిమాన్, ఆదిరెడ్డి, సందీప్, పెరుమాండ్ల ఉపేందర్,కందగట్ల వెంకటేష్, రాజులతోపాటు మండలంలోని వివిద గ్రామాల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు,మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## తహశీల్దార్‌ను సన్మానించిన రేషన్‌డీలర్ల సంఘం

నెల్లికుదురు,మే 20, ప్రభాతవార్త



మండలానికి నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన చంద నరేష్‌ను మంగళవారం మండల రేషన్ సంఘం అధ్యక్షులు బానోతు రాజేష్‌నాయక్ ఆధ్వర్యంలో మర్యాధ పూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్చాన్ని అందచేసి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో డీలర్ల సంఘం నాయకులు గంగిడి ఎల్లారెడ్డి,కొయ్యేడి వెంకన్న, శంకర్‌నాయక్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుపై రైతులు దృష్టి సారించాలి


తొర్రూరు మే 20 ప్రభాతవార్త



ఆయిల్ ఫామ్ సాగుపై రైతులు దృష్టి సారించాలని ఆయిల్ ఫెడ్ జిల్లా ఇన్చార్జ్ రాములు తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగుపై మంగళవారం మండలంలోని హరిపిరాల లో ఆయిల్ ఫెడ్ జిల్లా ఇంచార్జ్ రాములు వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఆయిల్ ఫామ్ సాగుతో కోతుల బెడద, దొంగల బెడద ఉండదన్నారు. నాలుగేళ్ల నుంచి 30 ఏళ్ల వరకు దిగుబడి వస్తుందన్నారు. మహబూబాబాద్ జిల్లాలో 8500 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు అవుతుందని తెలిపారు.తొర్రూరు మండలం హరిపిరాల నర్సరీ లో మూడు లక్షల మొక్కలు రైతుల కోసం అందుబాటులో ఉంచామని తెలిపారు.మొక్కలు నాటిన నాలుగేళ్ల అనంతరం ఏటా ఎకరానికి 8 నుంచి 12టన్నుల ఆయిల్ ఫామ్ కాయల దిగుబడి వస్తాయన్నారు. ఆయిల్ ఫామ్ సాగుచేయాలనుకునే రైతులకు మొక్కలకు 90శాతం రాయితీ, డ్రిప్ ఏర్పాటుకు 80 శాతం నుంచి వంద శాతం రాయితీ వస్తుందన్నారు. మొక్కలు ఎదిగే వరకు నాలుగేళ్ల వరకు ఎకరానికి రైతుకు రూ.4,200 చొప్పున ప్రభుత్వం ఇస్తుంద న్నారు. ఒక్కసారి మొక్కలు నాటితే పంట మొద లైనప్పటి నుంచి 30ఏళ్ల పాటు రైతు దిగుబడి పొందుతాడన్నారు. కేవలం నీరు పెట్టి పైపాటు ఎరువులు వేస్తే సరిపోతుందన్నారు.ఆయిల్ ఫెడ్ జిల్లా కోఆర్డినేటర్ రంజిత్ మాట్లాడుతూ .... ఎకరానికి 50 వరకు ఆయిల్ పామ్ మొక్కలు నా టుకోవాలన్నారు. ఈ పంటలో అంతరపంటలు సాగుచేసుకోవచ్చన్నారు. రైతులు కృష్ణారెడ్డి, గోపాల్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి లు ఫామ్ ఆయిల్ సాగు చేసి ఎకరాన 6.6 టన్నుల దిగుబడి సాధిస్తున్నారని గుర్తు చేశారు.

## ఘనంగా కాంగ్రెస్ నాయకులు ముస్తఫా జన్మదిన వేడుకలు

మహబూబాబాద్ టౌన్,మే20,ప్రభాతవార్త:



మహబూబాబాద్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ముస్తఫా జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మిత్రులు, నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేఇంచి శుభాకాంక్షలు తెలిపారు. వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని ఆకాంక్షి ంచారు. ఈ వేడుకల్లో పద్మం ప్రవీణ్, వంకాయలపాటి రామరావు, రంగా, వేణు, పాషా, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ పంటను పరిశీలించిన ఎఫ్ ఓ పునీత్

ఇనుగుర్తి ప్రభాతవార్త మే 20



ఆయిల్ పామ్ పంట సాగుతో రైతులకు నికరమైన ఆదాయం లభిస్తుందని,సాధారణ పంటల సాగుతో పోలిస్తే అధిక లాభం పొందవచ్చని ఆయిల్ పామ్ ఎఫ్ ఓ పునీత్ తెలిపారు మంగళవారం మండలంలోని కోమటిపల్లి గ్రామంలో రైతు రావుల మల్లేశం సాగు చేస్తున్న ఆయిల్ పామ్ పంట సాగును పరిశీలించి సమగ్ర యాజమాన్య పద్ధతులను రైతుకు వివరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగుకు నేల అనువైనదని రైతులు అపోహలకు గురికాకుండా ఆయిల్ పామ్ పంటను సాగు చేయవచ్చని మొక్కలు నాటే దగ్గర నుండి మార్కెటింగ్ వరకు ప్రభుత్వం హార్టికల్చర్ శాఖ ద్వారా వెన్నుదన్నుగా నిలుస్తుందని ఇప్పటికే జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగు పట్ల రైతులు ఆసక్తి చూపిస్తున్నారని నెల్లికుదురు, ఇనుగుర్తి మండలాల పరిధిలో 560 ఎకరాల్లో ఈ ఏడాది ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణం పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు

## లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

ఇనుగుర్తి ప్రభాతవార్త మే 20

మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజ్ ఆధ్వర్యంలో కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని గ్రామపంచాయతీ కార్మికులు నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం 11 ఏండ్ల పాలనలో కార్మికులకు ,ప్రజలకు ,రైతులకు నష్టం చేకూర్చే విధంగా వ్యవహరిస్తుందని అనేక సంవత్సరాల క్రితం కొట్లాడి సాధించుకున్న 44 లేబర్ కోడ్‌లను రద్దుచేసి వాటి స్థానంలో కార్మికులకు నష్టం చేకూర్చే నాలుగు లేబర్ కోడులను తెచ్చి కార్మికుల హక్కులను హరించే విధంగా బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి కార్మికులకు నష్టం చేకూర్చే నాలుగు లేబర్ కోడులను తక్షణమే రద్దు చేసి కనీస వేతనాల చట్టాన్ని అమలు చేసి కార్మికులకు నెలకు రూ.26వేల రూపాయలు ఇవ్వాలని కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బూర యాకలక్ష్మి ,గ.జి యాకమ్మ ,సుగుణ,ఉమా, ఐద్దమ్మా, సమ్మక్క, ఎల్లమ్మ, బిచ్చం, పార్వతమ్మ, దర్గయ్య,దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.





## ఎర్రబెల్లి నీ విమర్శించే స్థాయి ఝాన్సీ రెడ్డికి లేదు

తొర్రూరు మే 20 ప్రభాతవార్త

ఎర్రబెల్లి దయాకర్ రావు ను విమర్శించే నైతిక స్థాయి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డికి లేదని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాసు, ఎంపీపీ తూర్పాటి అంజయ్య లు సంయుక్తంగా మాట్లాడుతూ సోమవారం జరిగిన కాంగ్రెస్ సన్నాహక సమావేశంలో ఝాన్సీ రెడ్డి బిఆర్ఎస్ పార్టీని, మాజీమంత్రి దయాకర్ రావు పై చేసిన అనుచిత వాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నామని వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు భారతదేశ పౌరసత్వం లేని ఝాన్సీ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జిగా ప్రకటించుకొని కాంగ్రెస్ పార్టీ సమావేశాలలో స్టేజీలపై ఉపన్యాసాలు ఇవ్వడం, అధికారులతో రివ్యూలు తీసుకోవడం సరికాదని, విమర్శించారు, ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించారని ఆరోపిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి 18 నెలలు పూర్తి అవుతున్నప్పటికీ పాలకుర్తిలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదని దయాకర్ రావు చేసిన అభివృద్ధి మాత్రమే కనబడుతుందని అన్నారు,ఇప్పటికైనా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డిలు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో శ్రద్ధ చూపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు,గ్రామ పార్టీ అధ్యక్షులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

ఇనుగుర్తి ప్రభాతవార్త మే 20



మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు మండలంలోని చిన్ననాగారం గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మద్దెల సుధాకర్ ఆధ్వర్యంలో ముత్యాలమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం మండల కేంద్రంలో గ్రామ పార్టీ అధ్యక్షులు బేతమల్ల చంద్రయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన కేక్ ను మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ కట్ చేసి అన్న ప్రసాద వితరణ గావించారు ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న,మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి,పింగిలి శ్రీనివాస్,గండు నాగన్న,మంగ్య నాయక్, చిన్ననాగారంలో కశరబోయిన విజయ్ యాదవ్,భైరు కొమురయ్య,ఒడపల్లి కొండయ్య,గుండ్ల ఉప్పన్న, బొబ్బల ముత్తయ్య,భైరు శ్రీనివాస్,చెడుపాక యాకూబ్, మద్దెల యాకయ్య,ఒడపల్లి సందీప్, అయినాల కిరణ్,మునిగంటి ఐలయ్య పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గూడూరులో మాజీ ఎమ్మెల్యే పుట్టినరోజు

గూడూరు, మే 20, ప్రభాతవార్త

బిఆర్ఎస్‌పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో మానుకోట మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ పుట్టినరోజు వేడుకలను మంగళవారం



నిర్వహించారు. ఈమేరకు బస్టాండ్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన వేడుకలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పుట్టినరోజు వేడుకకు హాజరైన శంకర్‌నాయక్ తొలుత అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వేడుక స్థలం వద్దకు చేరుకొని పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేసారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు వేం వెంకటకృష్ణారెడ్డి, సురేందర్, మాజీ జెడ్పీటీసి కాసింలతో పాటు ఆ పార్టీ జిల్లా, మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

గూడూరు, మే 20, ప్రభాతవార్త

విద్యార్థులకు నాణ్యమైన బోధనను అందించే దిశగా తమ నైపుణ్యాలను



పెంపొందించుకునే లక్ష్యంతో నిర్వహిస్తున్న శిక్షణాశిబిరాన్ని ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి రవికుమార్ కోరారు. స్థానిక బాలుర ఉన్నతపాఠశాల ప్రాంగణంలో మండలంలోని ఉపాధ్యాయులకు ఐదు రోజుల పాటు నిర్వహించనున్న శిక్షణాశిబిరాన్ని మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. శిక్షణ ద్వారా నేర్చుకున్న విషయాలను తరగతి గదుల్లో అమలు పరచాలని కోరారు. ఈ శిక్షణాశిబిర ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మార్పీలు, సిఆర్పీలు, ప్రాథమిక పాఠశాలల హెచ్ఎంలు, ఎస్‌జిటి టీచర్లు పాల్గొన్నారు.

# ఆరోగ్యమిత్రల సమస్యలు పరిష్కరించాలి

గూడూరు, మే 20, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరోగ్యశ్రీ పథకంలో పని చేస్తు సేవలందిస్తున్న ఆరోగ్యమిత్రల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆరోగ్యశ్రీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు రాసాల శ్రీనివాస్ డిమాండ్ చేసారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా చేపట్టిన సమ్మె, నిరసన కార్యక్రమాలను పురస్కరించుకొని మంగళవారం ఆయన స్థానిక సిహెచ్‌సి ముందు నల్లబ్యాడ్జీ ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్యమిత్రల న్యాయమైన కోర్కెలను పరిష్కరించే దిశగా ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలన్నారు. గత సంవత్సరం సమ్మె జరిపిన సందర్భంలో ఆరోగ్యమిత్రలకు డాటాఎంట్రీ ఆఫీసర్ క్యాడర్ కల్పిస్తామని ఆరోగ్యశాఖ మంత్రి దామోదరరాజనర్సింహ ఇచ్చిన హామీని అమలు చేయడంలో అధికారులు కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. తమ సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం సానుకూలంగా స్పందించకుంటే మరోమారు సమ్మెకు రాష్ట్రకమిటీ ఆధ్వర్యంలో తామంతా సిద్దంగా ఉన్నామని శ్రీనివాస్ అన్నారు.



# లక్ష్మీపురంలో సిసిరోడ్డు నిర్మాణం

గూడూరు, మే 20, ప్రభాతవార్త

మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో మానుకోట ఎమ్మెల్యే మురళీనాయక్ సహకారంతో సిసిరోడ్డు నిర్మాణపనులు చేపట్టినట్లు కాంగ్రెస పార్టీ గ్రామ అధ్యక్షుడు వాంకుడోతు నవీన్ తెలిపారు. ఎస్సీ కార్పోరేషన్ నిధుల నుండి రూ.5 లక్షలో మంజూరైన ఈ సిసి రోడ్డు పనులను మంగళవారం ప్రారంభించినట్లు తెలిపారు. ప్రారంభ కార్యక్రమంలో గుగులోతు వాల్య, భూక్య తావుర్య, లావుడ్యా తేజ్యా, బానోతు సంతోష్, బాదావత్ కృష్ణ, బాదావత్ పవన్, బాదావత్ నగేష్ పాల్గొన్నారు.

# సామర్థ్యాల అభివృద్ధి ద్వారా సత్ఫలితాలు

కేసముద్రం, మే 20, ప్రభాతవార్త

సామర్థ్యాలను అభివృద్ధి చేయడం ద్వారా విద్యార్థులు సత్ఫలితాలను సాధిస్తారని, ఇందుకు ఎఫ్ఎల్ఎన్ ఉపయోగపడుతుందని కేసముద్రం,



ఇనుగుర్తి ఎమ్మీఓలు కాలేరు యాదగిరి, జంగా రూపారాణి అన్నారు. స్థానిక ఉన్నత పాఠశాలలో ఈ రెండు మండలాలకు చెందిన ఉపాధ్యాయులకు ఐదు రోజులపాటు నిర్వహించనున్న శిక్షణాశిబిరాన్ని మంగళవారం వారు ప్రారంభించి మాట్లాడారు. శిక్షణాశిబిరానికి హాజరయ్యే ఉపాధ్యాయులు విధిగా సమయపాలన పాటించాలన్నారు. శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిఆర్‌పి సారంగం, ఎంఆర్‌పిలు యాదగిరి, రాములు, అశోక్, భాస్కర్, సత్యనారాయణ, సురేష్‌నాయుడు, మోహనకృష్ణ, కృష్ణ, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

# ముగిసిన విద్యార్థుల సమ్మర్‌క్యాంపు

కేసముద్రం, మే 20, ప్రభాతవార్త

మండలంలోని విలేజి కేసముద్రం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపు మంగళవారం ముగించారు. ఈనెల 6



నుండి ఈ సమ్మర్ క్యాంపు ప్రారంభం కాగా 15 సంవత్సరాల లోపు బాలబాలికలు ఇందులో పాల్గొన్నారు. క్యాంపు ముగింపు సందర్భంగా హెచ్ఎం సిహెచ్ వెంకట్రాంనర్సయ్య మాట్లాడుతూ సమ్మర్ క్యాంపులో విద్యార్థుల నైపుణ్యాలను పెంచే అనేక అంశాలలో వారికి తర్ఫీదునిచ్చినట్లు తెలిపారు. క్యాంపు నిర్వహణ కాలంలో నిర్వహించిన ఇవెంట్‌లలో విజేతలైన వారికి మంగళవారం క్యాంపు ముగింపు సందర్భంగా బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మ, నాగమణి, రోజారాణి, సుజాత, సుధాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కేసముద్రంలో శంకర్‌నాయక్ జన్మదినవేడుక

కేసముద్రం, మే 20, ప్రభాతవార్త

మానుకోట మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ జన్మదిన వేడుకలను మంగళవారం కేసముద్రంలో నిర్వహించారు. బిఆర్ఎస్‌పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకకు శంకర్‌నాయక్ హాజరై కేక్ కట్‌చేసారు. పార్టీ అధికారంలో లేకున్నా కార్యకర్తలకు తాను అండగా ఉంటానన్నారు. రాష్ట్రంలో రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని ధైర్యం చెప్పారు. ఈ వేడుకలో మండలానికి చెందిన బిఆర్ఎస్‌పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.






# జీఎంపిస్ గంగారం మండల నూతన కమిటీ ఎన్నిక

గంగారం మే 20ప్రభాతవార్త

గంగారం మండలం లో ముఖ్య కార్యకర్తల సమావేశం లో సొసైటీ అధ్యక్షులు రాధారపు కొమురయ్య అధ్యక్షతన పెద్ద ఎల్లాపురం గ్రామంలో గొల్ల కురుమ సంగం నూతన కమిటీ ఎన్నికకు ముఖ్య అతిథులుగా జి ఎమ్ పి ఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ,పయ్యావుల మల్లయ్య, బొల్లం అశోక్ లు పాల్గొని నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిఎంపిఎస్ నూతన కమిటీ మండల అధ్యక్షులుగా జున్ను అశోక్, కార్యదర్శిగా గడుదుల అశోక్, గౌరవ అధ్యక్షులుగా రాధారపు కొమురయ్య, ఉపాధ్య క్షులుగా బోల్ల బోయిన సుధాకర్



కొమ్ము సారంగం సహాయ కార్యదర్శిలుగా ఎసల్ల వినిప్ వంగ పండ్ల సతీష్, కోశాధికారిగా నూకల రవీందర్, సోషల్ మీడియా కన్వీనర్ గా జక్కుల కార్తీక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు జున్ను అశోక్ మాట్లాడుతూ నాపై నమ్మకం తో అధ్యక్షుడు గా ఎన్నిక చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ ఎన్నికైన నూతన కమిటీకి హార్ధిక శుభాకాంక్షలు తెలలుపుతూ సంఘానికి నావంతు సహాయ సకారాలు అందిస్తానని నా పై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా ముందుకు తీసుకెళ్తానని ఆయన అన్నా రు..ఈ కార్యక్రమంలో సంగం సభ్యులు ,గొల్ల కురుమలు పాల్గొన్నారు

# ఉపాధ్యాయులు బోధన నైపుణ్యాలు మెరుగుపర్చుకోవాలి

## -మండల విద్యాధికారి గాయపు లింగారెడ్డి

పర్వతగిరి, మే 20, ప్రభాతవార్త

మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు తమ బోధన నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకోవాలని పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి అన్నారు.మంగళవారం నుండి ఐదు రోజులపాటు పర్వతగిరి మండలంలోని ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయని తెలిపారు.పర్వతగిరి ఉన్నత పాఠశాలలో ప్రారంభమైన ఈ శిక్షణ శిబిరంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఐదు రోజులపాటు జరగనున్న ఈ శిక్షణ కార్యక్రమాలను ఉపాధ్యాయులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఎనిమిది మంది జిల్లా స్థాయిలో శిక్షణ పొందిన ఆర్పి(రిసోర్స్ పర్సన్స్)లు మండల స్థాయిలో ఐదు సబ్జెక్టుల బోధన పైన శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొంకపాక కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఏ.భిక్షపతి, పర్వతగిరి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ పాక రమేష్ బాబు, స్టేట్ ఆర్పి శ్రీధర్, తెలుగు సబ్జెక్టు ఆరుపిలు కిషోర్, నాగేశ్వర్ రావు, ఇంగ్లీష్ సబ్జెక్ట్ ఆర్‌పిలు వీరేందర్, శ్రీధర్, మ్యాథ్స్ ఆర్‌పిలు అరవింద్ కుమార్,పి.ప్రసాద్, పరిసరాల విజ్ఞానం ఆర్‌పిలు వి.సంపత్, బి.రాజు, సీఆర్‌పిలు, ఎమ్మార్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి

### -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త: ఆసుపత్రిలో వైద్యులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. మంగళవారం జిల్లా ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఆరోగ్యశ్రీ బ్లాక్, యూరాలజి, జనరల్ వార్డు, ఆసుపత్రి ఇన్, అవుట్ పేషంట్స్, డాక్టర్స్, సిబ్బంది హాజరు పట్టికలను పరిశీలించారు. పేషంట్లకు అందిస్తున్న సేవలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, ఆర్.ఎం.ఓ డాక్టర్ జగదీష్‌లను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. సదరం క్యాంపుల నిర్వహణ కోసం ఆసుపత్రిలో అనువైన ప్రదేశంలో వారికి సేవలు అందించడానికి యుఐడి(బ్లాక్)నిర్మాణ ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించారు. స్పెషలైజేషన్ మానసిక, కంటి, చెవి, ముక్కు, దంతాల విభాగం తదితర వినికిడి లోపం ఉన్న వారిని పరీక్షల కోసం తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే పెషంట్లకు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ద్వారా స్వచ్ఛమైన పదార్థాలు అందించాలన్నారు. ఆసుపత్రిలో పార్కింగ్, వైద్య విభాగాలు, శానిటేషన్ నిర్వహణ తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదనరాజు, డిఈ, ఏఈ, శంకర్, సంబంధిత విభాగాల సిబ్బంది ఉన్నారు.

## పుణ్య స్నానాల ఏర్పాట్లను సమీక్షించిన కలెక్టర్, ఎస్పీ

కాళేశ్వరం, మే 20, ప్రభాతవార్త: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా పోలీస్ అధికారి కిరణ్ ఖరే మంగళవారం సరస్వతి ఘాట్, తాత్కాలిక బస్ స్టాండ్, వైద్య కేంద్రాలు మరియు త్రివేణి సంగమ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తుల రద్దీ రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో రానున్న రోజుల్లో అవసరమైన ఏర్పాట్లను సమీక్షించి, ఏర్పాట్లు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సరస్వతి ఘాట్ వద్ద పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగించడంతో పాటు బ్లీచింగ్ పౌడర్ ఉపయోగించి శుభ్రతను కొనసాగించాలని డిపిఒను ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం ఘాట్ పరిసర ప్రాంతాల్లో బ్యాటరీ వాహనాలు అందుబాటులోకి తేవాలని సూచించారు. తాత్కాలిక బస్ స్టాండ్ ప్రాంతంలో అదనపు చలువ పందిళ్ల ఏర్పాటు చేయాలని



కలెక్టర్ సూచించారు. అలాగే భక్తుల కోసం షటిల్ బస్సులు, మహిళల కోసం ప్రత్యేక షీ రూములు ఏర్పాటు చేశామని, చలి వేంద్రాలు పెంచాలని సూచించారు. త్రివేణి సంగమం వద్ద ఏర్పాట్లు బోటు సౌకర్యాలపైనా సమీక్ష చేసి, భద్రతా చర్యలు ముమ్మరం చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. రానున్న రోజుల్లో భక్తుల రద్దీ మరింతగా పెరిగే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని, ముందస్తు ఏర్పాట్లను పూర్తి చేయాలని, అదనపు సిబ్బందిని నియమించాలని సూచించారు. ప్రభుత్వ యంత్రాంగం భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు అందించేందుకు కట్టుబడి ఉందని కలెక్టర్ తెలిపారు. అనంతరం బోటులో ప్రయాణించి త్రివేణి సంగమంలో భక్తులు పుష్కర స్నానాలు ఆచరించడానికి ఏర్పాటు చేసిన బారికేడింగ్, గజ ఈత గాళ్ళు, బోట్లు, ఎన్డిఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్ సేవలు పరిశీలించారు. 40 మంది గజ ఈతగాళ్ళు మూడు షిఫ్టుల్లో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. భక్తులు బారి కేడింగ్ దాటి వెళ్లకుండా నియంత్రణ చేయాలని సూచించారు. త్రివేణి సంగమంలో భక్తులు నిర్దేశించిన ప్రాంతాల్లో మాత్రమే పుష్కర స్నానాలు ఆచరించాలని, బారి కేడింగ్ పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మత్స్య శాఖ అధికారి విజయ కుమార్, ఎడిఎం శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన రైతుల ఆర్థికాభివృద్ధికి

### -ఇందిర సౌర గిరి జల వికాసం ఎంతో ఉపయోగకరం

### -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిర సౌర గిరి జల వికాసం పథకం గిరిజన రైతుల ఆర్థిక అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్‌లో ఏటూరు నాగారం ఐటిడిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ చిత్ర మిశ్రా, డిఎఫ్ఓ విశాల్ లతో కలసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హత కలిగిన ఆర్ఓఎఫ్ఆర్ పట్టాదారులను మండలస్థాయి కమిటీ ద్వారా గుర్తించి భూగర్భ జల సర్వేలను నిర్వహించి



బోరుబావులను నిర్మించి సోలార్ సిస్టం ద్వారా మోటారు వినియోగంలోకి తీసుకొచ్చి డ్రిప్ ఇరిగేషన్ ద్వారా ఆర్టికల్చర్, వ్యవసాయ సాగులోకి తీసుకొచ్చి రైతు సమగ్ర ఆర్థిక అభివృద్ధికి దోహదపడేలా చేయడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ప్రభుత్వ సూచనల ప్రకారం క్షేత్రస్థాయిలో ట్రైబల్ వెల్ఫేర్, అటవీశాఖ, గ్రౌండ్ వాటర్, హార్టికల్చర్, అగ్రికల్చర్, గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్, విద్యుత్, రెడ్కో, ఐటిడిఏ, రెవెన్యూ సంబంధిత అన్ని విభాగాల అధికారుల సమన్వయంతో కలసి పనిచేసి అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా క్షేత్రస్థాయిలో ముందుకు సాగాలని సూచించారు. గ్రామసభలు నిర్వహించి ఈ పథకం యొక్క ఆవశ్యకతను గిరిజన రైతులకు వివరించాలన్నారు.

-ఐటిడిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ ప్రభుత్వ జీవో ప్రకారం గిరిజన రైతులను గుర్తించి వారి అభ్యున్నతికి, ఆర్థికాభివృద్ధికి ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా పరిధిలోని బయ్యారం, గంగారం, గార్ల, గూడూరు, కేసముద్రం, కొత్తగూడ, కురవి, మహబూబాబాద్, నెల్లికుదురు మండలాల్లో ప్రత్యేక సభల ద్వారా ఆసక్తి కలిగిన లబ్ధిదారులను గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదనరాజు, జెడ్పి సీఈవో పురుషోత్తం, డిడి ట్రైబల్ వెల్ఫేర్ దేశిరాం, డిడి గ్రౌండ్ వాటర్ వేముల సురేష్, ఎన్‌పిడిసిఎల్ ఎస్.ఈ నరేష్, హార్టికల్చర్ మరియన్న, ఐటిడిఏ అధికారులు రాజ్‌కుమార్, వెంకన్న, వీరభద్రం, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాశ్మీర్‌లో ఆత్మహత్య చేసుకున్న జవాన్

### -నర్సంపేటలో అంత్యక్రియలు

నర్సంపేట, మే 20, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణానికి చెందిన సంపంగి నాగరాజు మూడు రోజుల క్రితం జమ్ము కాశ్మీర్‌లోని సాంబసెక్టార్ ప్రాంతంలో విధులు నిర్వహిస్తూ తుపాకితో కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్నారు. ఈ క్రమంలో జవాన్ మృతదేహాన్ని నర్సంపేటకు తరలించగా బంధువులు అంత్యక్రియలు నిర్వహించారు. పట్టణానికి చెందిన సంపంగి విజయ-మల్లయ్య దంపతులకు ముగ్గురు కుమారులు వీరిలో నాగరాజు చిన్నకుమారుడు నాగరాజు 2016లో బిఎస్ఎఫ్ కానిస్టేబుల్‌గా విధుల్లో చేరారు. నాటి నుండి దేశంలోని వివిధ ప్రాంతంలో నిర్వహించాడు. మార్చి నెలలో సెలవులపై ఇంటికి వచ్చిన నాగరాజు తిరిగి ఏప్రిల్ 23న విధులకు వెళ్లినట్లు తెలుస్తుంది. మూడేళ్లుగా జమ్ము కాశ్మీర్ సరిహద్దులు విధులు నిర్వహిస్తున్నాడు. కాగా మూడు రోజుల క్రితం తుపాకితో కాల్చుకొని ఆత్మహత్య చేసుకోగా విధుల్లో ఒత్తిడి వల్ల అని కొందరు కుటుంబ కలహాల వల్ల మృతిచెందాడని మరికొందరు సందేహం వ్యక్తం చేస్తున్నారు. నాగరాజు మృతిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## 'భరోసా' సేవలు భేష్

### -జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్

మహబూబాబాద్ టౌన్,మే20,ప్రభాతవార్త:



బాధితులకు అండగా ఉంటూ వారికి అన్నివిధాల సేవలందిస్తున్న మహబూబాబాద్ భరోసా సెంటర్ ఎస్పైతో పాటు సిబ్బందిని జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ అభినందించారు. జిల్లాలో భరోసా సెంటర్ ఏర్పడి మూడు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన వార్షికోత్సవ వేడుకలో జిల్లా ఎస్పి పాల్గొని కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధితులు భరోసా సెంటర్‌కు వచ్చినప్పటి నుండి వారికి కావాల్సిన అన్ని రకాల సహకారాలు అందిస్తూ ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. మరింత ఉత్సాహంతో పనిచేయాలని సూచించారు. మూడవ వార్షికోత్సవం సందర్భంగా బాధితులకు తక్షణ సహాయంగా రూ.30వేలు ఎస్పి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి తిరుపతిరావు, ఎస్.బి సిఐ చంద్రమౌళి, టౌన్ సిఐ దేవేందర్, రూరల్ సిఐ సర్వయ్య, రూరల్ ఎస్సై దీపిక, భరోసా సెంటర్ ఎస్సై రూన్సీ, షీ టీం ఎస్సై సునంద, డిడబ్ల్యూవో ధనమ్మ, సిడబ్ల్యూసి చైర్‌పర్సన్ నాగవాణి, భరోసా సిబ్బంది జ్యోత్స్న, సాహిత్య, జయశ్రీ, బేబీ, పార్వతి, రేణుక, మౌనిక, సఖి, షీటీం సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ: విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే అని ..జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పేర్కొన్నారు. జిల్లాలోని యశ్వంతాపూర్ పరిధిలో గల క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం నుంచి ఐదు రోజుల పాటు జరగనున్న రెండో విడత జిల్లా స్థాయి ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా హాజరై, ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజ స్థాపనలో విద్యార్థులను ఉన్నతమైన, ఆదర్శవంతమైన విద్యార్థులుగా సిద్ధం చేయాలని సూచించారు. అందుకు అనుగుణంగా సామర్థ్యాల పెంపునకు నిర్వహిస్తోన్న ఈ శిక్షణా కార్యక్రమాన్ని ప్రతి ఒక్క ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు నిత్య



విద్యార్థులని, తాము నేర్చుకుంటూ విద్యా బోధన చేసినప్పుడే విద్యార్థుల్లో గుణాత్మకమైన మార్పు సాధించవచ్చన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాలు నూతన విషయాలను తెలియజేస్తాయని, ప్రతి ఉపాధ్యాయుడు శిక్షణలో అందిస్తోన్న అంశాలను ఆకలింపు చేసుకొని, విద్యార్థుల్లో ఆశించిన మార్పుల సాధనే లక్ష్యంగా పని చేయాలన్నారు. వేల ఏళ్లుగా ఉన్న అసమానతలను విద్య ద్వారానే తగ్గించే అవకాశం ఉందని, విద్య ద్వారా జీవన ప్రమాణాలు మెరుగవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఓ భోజన్న, ఏఎంఓ శ్రీనివాస్, ఏసీజీఈ రవి కుమార్, జీసీడీఓ గౌసియా బేగం, కోర్సు ఇంఛార్జులు మల్లికార్జున్, యాదగిరి, ఆనంద్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## సోంతపార్టి నాయకులే బ ద్నామ్ చేస్తున్నారు..

బచ్చన్నపేట, మే20 ప్రభాతవార్త:

అసలు బాధితుడే కానీ వ్యక్తితో అక్రమ పిటిషన్ ఇప్పించి, నన్నే కాదు,మొత్తం కాంగ్రెస్ పార్టీనే బదునాము చేసే కుట్రలు సొంత పార్టీ నాయకులు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిన్న జరిగిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి విషయంలో బచ్చన్నపేట మండలములోని,కొన్నె గ్రామానికి చెందిన బాధితులు కరోళ్ల జ్యోతి భర్త సంపత్ కు రావాల్సి న చెక్కును,ఇవ్వాలంటే 25 వేల రూపాయలు పట్టుకొని రండి అని, నేను కరోళ్ల సాగర్ అనే వ్యక్తికి ఫోన్ చేసి,మండల పార్టీ అధ్యక్షులు అయ్యిన నూకల బాల్ రెడ్డి చెప్పాడనే అభియోగంతో, నాగపూరి కిరణ్ కుమార్ గౌడ్, నూకల బాలిరెడ్డి మైన మా పైన జనగామ ఎస్ హెచ్ ఓ, సిఐ దామోదర్ రెడ్డి కి కలిసి, చెక్కులకు సంబంధం లేని వ్యక్తి అయ్యిన సాగర్ తో బలవంతంగా అక్రమ పిటిషన్ ఇప్పించారన్నారు..గతంలో చాలా రోజుల నుంచి, సామాజిక సేవ లక్ష్యంగా మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ రాజలింగం కుమారుడు నాగపూరి కిరణ్ సీఎంఆర్ఎఫ్ చెక్కుల రూపంలో, ఎల్ వో సి రూపంలో లక్షలాది రూపాయల విలువ చేసే చెక్కులను,వందలాది మంది లబ్ధిదారులకి,అదికూడా ఒక్క రూపాయి తీసుకోకుండా ఇవ్వడం,అందించడం జరిగింది.ఇప్పుడు కిరణ్ ద్వారా



మండలానికి చెందిన 2,3 గ్రామాలకు చెక్కులు ఇప్పించే పనిలో,ఒక మండల పార్టీ అధ్యక్షుడి హోదాలో కిరణ్ దగ్గరికి వెళ్లి ఇప్పించే క్రమంలో ఏ మాత్రం చెక్కులకు సంబంధం లేని వ్యక్తి అయిన కరోళ్ల సాగర్ ను తెరమీదికి తెచ్చి అతనితో అక్రమ పిటిషన్ ఇప్పించి, కేవలం బాలిరెడ్డి, కిరణ్ మీద మాత్రమే కాదు, కాంగ్రెస్ పార్టీనే భ్రష్టు పట్టించాలని ప్రయత్నం చేస్తూ పథకంప్రకారం పోలీస్ స్టేషన్ కు వెళ్లిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు నేను చెక్కుల కొరకు డబ్బులు డిమాండ్ చేసినట్లు జనగామ చౌరస్తా లో బహిరంగ చర్చచేసి, అంబేద్కర్ విగ్రహం సాక్షి గా రుజువు చేయాలని,అదికూడా బలవంతపు పిటిషన్ ఇప్పించిన ప్రతి నాయకుడు చొరవ చూపించాలని డిమాండ్ చేస్తున్న ట్లు తెలిపారు. ఏ వ్యక్తి అయితే పిటిషన్ ఇచ్చిండో అతనే స్వతహాగా ఒక వీడియో చేసి నూకల బాల్ రెడ్డి నైనా నాకే పంపించి, మా బాబాయ్ కు చెక్కు వస్తుంది అంటే డిసిసి ఆఫీస్ కు వెళ్లాను, అక్కడ వారే నా సంబంధం లేని విషయంలో పిటిషన్ ఇప్పించా రని, నాకేం సంబంధం లేదని వివరణ ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటికైనా నిజ నిజాలు నాయకులు, కార్యకర్తలు తీసుకోవాలని అన్నారు.

## ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు

నర్మెట, మే 20 ప్రభాతవార్త:

నర్మె ట మండలంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఎస్జీటీ ఎల్ ఎఫ్ ఎల్ ఉపాధ్యాయులకు మంగళవారం నుండి ఐదు రోజులపాటు శిక్షణ తరగతులు స్థానిక ఆదర్శ పాఠశాలలో శిక్షణ



కార్యక్రమం నిర్వహించబడుతుందని ఎంఈఓ మడిపల్లి ఐలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో 53 మంది ఉపాధ్యాయులు హాజరైనర్ అన్నారు. వీరికి ఎమ్మార్పీల ద్వారా నూతన విద్యా బోధన పద్ధతుల ద్వారా శిక్షణ పంపడం జరుగుతుందన్నారు. శిక్షణ తీసుకున్న ఉపాధ్యాయులు పాఠశాలలో ఆన్వాయించి విద్యార్థులకు రాయడం చదవడం వంటి మౌలిక సామర్థ్యాలను పెంచడానికి ఈ శిక్షణ ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు సిఆర్పిలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణ

తరిగొప్పుల, మే 20,ప్రభాత వార్త:

మండల కేంద్రంలోని పి యం శ్రీ జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల లో మండలం లోని ఉపాధ్యాయు లందరికి వృత్యంతర ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి ఎన్ జానకి మంగళవారం



ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు పెంపొందించడానికి, ఎఫ్ ఎల్ ఎన్ విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు, తెలుగు, గణితం, ఇంగ్లీష్ మరియు పరిసరాల విజ్ఞానం పెంపొందించడానికి ఈ శిక్షణ కార్యక్రమం దోహదపడుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి రవీందర్, రిసోర్స్ పర్సన్స్ బి. నరేందర్, జి. యాదగిరి, శివ ప్రసాద్, ఎస్ కుమారస్వామి,జి. సంపత్ కుమార్, జి అనిల్, సిఆర్పి మహాలక్ష్మి మ్మ,, అనూష, కరుణ మండల పరిధిలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసికోల్లాసాన్ని ఇస్తాయి..

### ఎస్సై ఎన్. నగేష్

నర్మెట, మే 20 ప్రభాతవార్త:

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని స్థానిక ఎస్సై నైనాల నగేష్ అన్నారు ఉమ్మడి మండలాల లోని మరియాపూర్ లో మంగళవారం



ఏర్పాటు చేసిన క్రికెట్ క్రీడలను ఎస్సై మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. క్రీడలతో దేహ దారుణ్యాన్ని ఇస్తాయన్నారు యువతలో ఉన్న నైపుణ్యతను వెలికి తీయుటకు క్రీడలు ఎంతగానో దోస పడతా యన్నారు యువతలో ఉన్న నైపుణ్యతను వెలికితీస్తాయన్నారు ఓటమి గెలుపు అనేది సహజమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గద్దల నర్సింగరావు పెద్ది రాజిరెడ్డి చింతకింది సురేష్ గద్దల కిరణ్ కుమార్ రాజబోయిన లక్ష్మీ మ్మనారాయణ చెవుల పరుశరాములు ప్రజ్ఞాపురం శ్రీధర్ బోడికే వినోద్ కుమార్ అక్కల కుమార్ గద్దల నరేష్ భాస్కర్ బొట్టు రాకేష్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## హజ్రత్ సైలని బాబా ఉర్సు ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

పరకాల మే 20 (ప్రభాత వార్త)

హజ్రత్ సైలని బాబా గంధము ఉర్సు ఉత్సవ ఏర్పాట్లను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. మంగళవారం పరకాల నియోజకవర్గ పరిధిలోని దామెర మండలం ఒగులాపూర్ గ్రామంలోని సైలని బాబా దర్గాలో బుదవారం జరిగే గంధం జాతర ఉర్సు ఉత్సవాల ఏర్పాట్లను దర్గా పీఠాధిపతి హజ్రత్ పీర్ హాజి ,ముహమ్మద్ అబ్దుల్ హమీద్ షా మియ , అధికారులతో కలిసి రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు పరిశీలించారు. ఈ సందర్భంగా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకొనున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అకాల వర్షం.. అపార నష్టం!!

### తడిసి ముద్దైన ధాన్యం!! బోరున విలపిస్తున్న రైతులు

(పరకాల ప్రభాత వార్త)

పరకాల డివిజన్ లో సోమవారం ఉదయం 3 గంటల నుండి కురుసిన అకాల వర్షంతో అపార నష్టం వాటిల్లింది. పరకాల పట్టణంతో పాటు



మండలాల్లో వందలాది ఎకరాల్లో సాగుచేసిన వరి పంట అకాల వర్షంతో పూర్తిగా నాశనమైంది. కొందరు పంటను కోసి కల్లాలలో ఆరబెట్టడం, మరికొందరు అమ్మకాల కోసం ఐకెపి సెంటర్ల వద్ద ఆరబోసి ఉన్న వడ్లు అకాల వర్షంతో పూర్తిగా తడిసిపోయాయి. మరి కొంతమంది రైతులు పొలాలు కోయకపోవడంతో పంట పొలాల్లోనే పంట పడిపోయి పూర్తిగా నీటిలో మునిగిపోయింది. ఆరు కాలం కష్టపడి చేతికొచ్చిన పంట నీటి పాలు కావడంతో రైతులు లబోదిబోమంటూ గుండెలు బాదుకుంటున్నారు.

## రైతులు పచ్చిరొట్ట ఎరువుల్ని సబ్సిడీపై అందిస్తున్న తెలంగాణ ప్రజా ప్రభుత్వం

రాయపర్తి ప్రభాతవార్త మే 20

గౌరవ పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు.... ఈ రోజు రాయపర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన జీలుగు (పచ్చిరొట్ట పైరు) విత్తనాలను సబ్సిడీపై రైతులకు అందజేయు కార్యక్రమంలో అధికారులతో



కలిసి ముఖ్య అతిథిగా హాజరై రైతులకు పంపిణీ చేసి వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ..ఈదులకంటి రవీందర్ రెడ్డి పిఎసిఎస్ డైరెక్టర్ కుంట రమేష్ వర్ధన్నపేట ఏఎంసీ డైరెక్టర్ ..కాజమియా పాలకుర్తి సోమనాథ ఆలయ డైరెక్టర్!!మండల సీనియర్ నాయకులు పెండ్లి మహేందర్ రెడ్డి ఏఈఓ వీరభద్రం ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, విత్తనాలను రైతులు వినియోగించుకోవాలని భూసారం పెంచుకోవాలని,వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు సూచనలు పాటించి రైతులు అధిక దిగబడులు సాధించాలని సూచించారు,రైతులు ఏ పంటలు అయితే అధిక గిట్టుబాటు ధర వస్తుందో వాటిపై దృష్టిసారిం చాలని,తెలియజేశారు.

## దళితుల పై వివక్ష ఎందుకు....??

### -- జేడీఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి

వీణవంక, ప్రభాత వార్త:

హుజురాబాద్ నియోజకవర్గ దళిత ప్రజల ఆవేదనలు, నిరసనలు దళిత బంధు కోసం ఉద్యమాలు ప్రభుత్వానికి కనిపించడం లేదా అని జనతాదళ్ (సెక్యులర్) పార్టీ జేడీఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మంగళవారం వీణవంక మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ దళితుల బ్యాంకు ఖాతాల్లో ఉన్న రెండో విడత నిధులపై ఫ్రీజింగ్ ఎత్తివేయడానికి అధికార కాంగ్రెస్ పార్టీకి సమయం దొరకడం లేదా అని తీవ్రంగా విమర్శించారు. యూనిట్లు పెట్టుకొని దళితులు సకాలంలో రెండో విడత రాక అప్పుల పాలు అయ్యారని, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఆర్థికంగా నష్టపోయారని, కొటేషన్ల పేరిట దళారులు కోట్ల రూపాయలను గతంలో దండుకున్నారని, నేరుగా దళితుల అకౌంట్ల పై ఉన్న ఫ్రీజింగ్ ను ఎత్తివేసి వారి ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం వెంటనే కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని దళితుల పక్షాన వాసు వడ్లూరి డిమాండ్ చేశారు.